



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 15-12-2020 | VIJAYABHANU DAILY ✶ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 82 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# యుద్ధప్రాతిపదికన పోలవరం పనులు

## ప్రాజెక్టు పరిశీలన అనంతరం అధికారులతో సీఎం సమీక్ష



పోలవరం: ప్రాధాన్యతాక్రమంలో పోలవరం పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని ఏపీ సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టును విహంగవీక్షణం ద్వారా పరిశీలించిన అనంతరం ఇంజినీర్లు, అధికారులు, గుత్తేదార్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పునరావాస కార్యక్రమాలకు కనీసం రూ.3,330 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 2022 ఖరీఫ్ నాటికి సాగునీరు ఇవ్వాలన్నారు. వచ్చే జూన్ 15 నాటికి మళ్లీ గోదావరిలో నీళ్లు వస్తాయని.. ఆలోపే యుద్ధప్రాతిపదికన పనులను పూర్తిచేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. మే నెలాఖరుకు స్పిల్‌వే, స్పిల్ ఛానల్ పనులు సంపూర్ణంగా పూర్తికావాలన్నారు. పనులన్నీ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జగన్ సూచించారు.

**ఎత్తు మిల్లీమీటరు కూడా తగ్గించం**

పోలవరం డ్యామ్ ఎత్తు మిల్లీమీటరు కూడా తగ్గించడం లేదని సీఎం జగన్ స్పష్టం చేశారు. డ్యామ్ నిర్మాణంతో పాటు పునరావాస కార్యక్రమాలు కీలకమన్నారు. వచ్చే మే నెలాఖరు నాటికి పునరావాస కాలనీలు పూర్తి చేసి నిర్వాసితుల తరలింపునకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్‌ను సీఎం జగన్ ఆదేశించారు. డెల్టాకు సాగు, తాగునీటి కొరత రాకుండా చూడాలన్నారు. ప్రత్యామ్నాయాలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని.. దాన్ని ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని చెప్పారు. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు.

సీఎం జగన్ పోలవరం పర్యటన సందర్భంగా నిర్వాసితులు ఆయన్ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సీఎంకు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరిస్తామని సీఎం వారికి హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రాజెక్టు సంబంధించిన చిత్రప్రదర్శనను సీఎం పరిశీలించారు. అధికారులతో సమీక్ష అనంతరం జగన్ తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు. సీఎం పోలవరం పర్యటన సందర్భంగా డ్రోన్ ద్వారా ఆ ప్రాంతాన్ని చిత్రీకరించారు.

# ఢిల్లీ పర్యటనకు సిద్ధమైన ఏపీ సీఎం వైఎస్ జగన్



(ఫైల్ ఫొటో)

అమరావతి : తెలంగాణ సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటన ముగిసిందో లేదో... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా హస్తిన పర్యటనకు సిద్ధమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఢిల్లీ పర్యటనకు బయల్దేరనున్న ఆయన..సాయంత్రం 4 గంటలకు ఢిల్లీకి చేరుకోనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రేపు రాత్రి 9 గంటలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో భేటీకానున్నారు ఏపీ సీఎం.. వరదలతో నష్టపోయిన ఏపీకి పరిహారం చెల్లించాల్సిందిగా రెండు రోజుల క్రితమే కేంద్రానికి లేఖరాసిన సీఎం జగన్.. ఈ నేపథ్యంలోనే అమిత్‌షాను కలవబోతున్నారు. రాష్ట్రవిభజకు సంబంధించిన పెండింగ్ అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన సమస్యల పరిష్కారంపై కూడా చర్చించే అవకాశం ఉందంటున్నారు. కాగా, తెలంగాణ సీఎం కేసీఆర్ పర్యటన ముగిసే వెంటనే.. ఏపీ సీఎం ఢిల్లీకి వెళ్తుండడం ఆసక్తికరంగా మారింది.

# అమరావతిలోనే రాజధాని

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలోనే ఉండాలని, ఇందులో మరో ఆలోచన లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. రాజధానిలో జరిగే అభివృద్ధి అంతా ప్రధాని మోదీ చేయిస్తున్నదేనని, రాష్ట్ర ప్రభుత్వం రాజధానులు మార్చినా కేంద్ర సంస్థలు అమరావతిలోనే ఉంటాయని ఆయన అన్నారు. తుళ్లూరులో భారతీయ కిసాన్ సంఘ్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమరావతిలో అద్భుత

తరువాయి 2లో..

# జనవరి 9న జగనన్న అమ్మఒడి రెండో విడత ఆర్థిక సాయం

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్
- ఈ నెల 16న లబ్ధిదారుల జాబితా ప్రదర్శన
- షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి




అమరావతి : 2020-21 ఏడాదికి గానూ వచ్చే నెల (జనవరి) 9వ తేదీన జగనన్న అమ్మ ఒడిపథకం రెండో విడత ఆర్థిక సాయం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందివ్వనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. రెండో ఫేజ్ చెల్లింపుల్లో భాగంగా షెడ్యూల్ ను మంత్రి ప్రకటించారు. ఇప్పటికే

తరువాయి 2లో..

# ఏపీలో కొత్తగా 305 కరోనా కేసులు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు భారీగా తగ్గుముఖంపడుతున్నాయి. గత 24 గంటల్లో 44,935 కరోనా పరీక్షలు నిర్వహించగాం, 305 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఇప్పటివరకు రాష్ట్రంలో కరోనా సోకిన వారి సంఖ్య 87,5836కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. గడచిన 24 గంటల్లో 541 మంది కోవిడ్ నుంచి కోలుకుని డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 864049 మంది డిశ్చార్జ్ అయ్యారు. గడచిన 24 గంటల్లో కరోనా బారినపడి నెల్లూరులో ఇద్దరు మరణించగా, ఇప్పటివరకు కరోనా సోకి 7059 మంది మృతిచెందారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4728 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో కరోనా పరీక్షలు జరుగుతున్నాయి. నేటివరకు 1,08,75,925 శాంపిల్స్‌ను పరీక్షించారు.




మంగళగిరి ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయంలో ఏపీఐఐసీ ఛైర్పర్సన్ ఆర్ కె రోజా అధ్యక్షతన ఏర్పాటు చేసిన బోర్డు మీటింగ్ కి హాజరైన ఏపీఐఐసీ ఎండీ రవీన్ కుమార్ , మరియు బోర్డు మెంబెర్స్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ జె . వీ .ఎన్ సుబ్రమణ్యం , స్పెషల్. సి ఎస్ టూ గవర్నమెంట్ కె .వీ .వీ సత్యనారాయణ, ఏ పీ పీ సీ బి సీఈఈ బి . శివకుమార్ తో కలసి పాల్గొనడం జరిగింది.. ఏపీఐఐసీ లో తీసుకుంటున్న విధి విధానాలు గురించి మరియు వివిధ అంశాలపై చర్చించి ఆమోదించడం జరిగింది.

# ఈనెల 25 నుండి ఇళ్ల పట్టాల పంపిణీకి సన్నద్ధం కావాలి

## లే-అవుట్ లు అన్నీ సిద్ధం గావించాలి

## ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించి తగుచర్యలు తీసుకోవాలి

## జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నవరత్నాలులో భాగంగా పేదలందరికీ ఇళ్లు పథకంలో పంపిణీ చేయనున్న ఇళ్ల పట్టాలు, లే-అవుట్ లు సిద్దం చేయాలని జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయం సమావేశమందిరంలో అధికారులతో ఈ విషయం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన సమీక్షిస్తూ మండలాల వారీగా లేఅవుట్ లు, పట్టాల వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు ఇండ్లస్థలాలు, పట్టాలు పంపిణీ చేస్తారని తెలిపారు. డిశంబరు 25 తేదీ నుండి జనవరి 7 వ తేదీ వరకు ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని, 7 వ తేదీ లోపు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి లే అవుట్ దగ్గర లేఅవుట్ మ్యాప్, లబ్ది దారుల జాబితా ప్రదర్శించాలని అన్నారు. ఇంటి స్థల పంపిణీ పూర్తయిన వెంటనే ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణకు గాను ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు.

ప్రత్యేకాధికారులు లే-అవుట్ తయారీ, పట్టాలు తయారీ, పంపిణీ తదితర పనులు పర్యవేక్షించి కార్యక్రమం సజావుగా పూర్తి చేయాలన్నారు. నవంబరు 25 తేదీనాటికి గల లబ్దిదారులు, 90రోజులలో పరిష్కరించవలసిన ధరఖాస్తుల లబ్దిదారులు, డిశంబరు 15 లోగా సచివాలయాలకు వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల జాబితా తయారు చేయాలన్నారు. అర్హతగలిగిన ప్రతి ఒక్కరిని జాబితాలో చేర్చాలని తెలిపారు. లబ్దిదారుల వివరాలను సచివాలయాలలో ప్రదర్శించాలని తెలిపారు. డి ఫారం పట్టారికార్డు మొత్తం రెవిన్యూ డివిజను కార్యాలయాలలో భద్రపరచాలన్నారు. లేఅవుట్ వద్దనే పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, పట్టాలలో పట్టాదారుని పేరు, ప్లాటు నంబరు, సరిహద్దులు తదితర వివరాలు నమోదు చేయాలన్నారు. ఇంటి స్థల పంపిణీలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు నమోదుచేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు కేసులకు సంబంధించి స్టే ఉన్న చోట్ల వెకెషన్ పిటిషన్లు వేయాలని, కౌంటరులో పేరావైజ్ రిమార్క్సు నోట్ చేయాలని తెలిపారు. కొత్త లేఅవుట్ లో భూమి చదును, రోడ్లు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయవలసినదిగా పి.డి. డుమా, హౌసింగు అదికారులను ఆదేశించారు. అందుకుగాను తహశీల్దారులు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

టిడ్కో ఇంటికి సంబందించి 300 చ.అ. గల ఇంటికి రూ.1/-, 365 చ.అ. ఇంటికి రూ.25,000/-, 430 చ.అ. ఇంటికి రూ.50,000/-

తరువాయి 2లో..




# ఘాట్ రోడ్లలో పూల మొక్కలు విరివిగా పెంచండి

## - డిఎఫ్ఓ కు ఈఓ డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశం

తిరుపతి/తిరుమల : భక్తులు ఘాట్ రోడ్డులోకి వస్తూనే ఆహ్లాదకరమైన అనుభూతి పొందేందుకు రెండువైపులా విరివిగా పూల మొక్కలు పెంచాలని టీటీడీ ఈఓ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి డిఎఫ్ఓ ను ఆదేశించారు. టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశమందిరంలో సోమవారం సాయంత్రం సీనియర్ అధికారులతో ఈఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ బండరాళ్లు ఎక్కువగా కనిపించే చోట వాటిని కప్పేసేలా పెరిగే మొక్కలు నాటాలన్నారు. తిరుమలలో పవిత్ర ఉద్యాన వనాల ప్రారంభానికి త్వరగా చర్యలు తీసుకోవాలని ఉద్యాన విభాగం డి.డి ని ఆదేశించారు. ఘాట్ రోడ్ల లో బండరాళ్లు పడే అవకాశం ఉన్న చోట రక్షణ కోసం ఏర్పాటు చేసిన మెష్ లు అక్కడక్కడ దెబ్బతిన్నట్లు కనిపిస్తోందనీ, అలాంటి చోట వీటిని పటిష్ట పరచాలని చీఫ్ ఇంజినీర్ కు సూచించారు. బర్డ్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కాంప్రహెన్సివ్ మెడికల్ సాఫ్ట్ వేర్ ను త్వరగా అమల్లోకి తెచ్చే ఏర్పాటు చేయాలని జెఈఓ కు సూచించారు. తిరుమల మ్యూజియం అభివృద్ధి మీద యాక్షన్ ప్లాన్ ఇవ్వాలని అదనపు ఈఓను కోరారు. ఇప్పటి దాకా వెలుగు చూడని అన్నమయ్య సంకీర్తన లను వెలుగులోకి తెచ్చేలా ప్రణాళిక తయారు చేయాలన్నారు. పిల్లల్లో భక్తి భావం పెంచేందుకు గీతా జయంతి రోజు వారికి భగవద్గీత పోటీలు నిర్వహించాలని హెచ్ డిపిపి అధికారులను ఆదేశించారు.

అదనపు ఈఓ శ్రీ ధర్మారెడ్డి, జెఈఓలు శ్రీ బసంత్ కుమార్, శ్రీమతి సదా భార్గవి, చీఫ్ ఇంజినీర్ శ్రీ రమేష్ రెడ్డి, ఎఫ్ఏసిఓ శ్రీ బాలాజి, సివి ఎస్వో శ్రీ గోపీనాథ్ జెట్టి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

### డిసెంబరు 15 నుంచి మార్గశిర విష్ణు వైభవ ప్రవచనం

పవిత్ర మైన ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు మార్గశిర విష్ణు వైభవ ప్రవచనం నిర్వహించడానికి టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. తిరుమల నాద నీరాజన వేదిక మీద డిసెంబరు 15వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ దాకా రోజు ఉదయం 6 నుంచి 6-45 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎస్వీ బీసీ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నాదనీరాజన వేదిక మీద టీటీడీ నిర్వహించిన కార్తీక పురాణ ప్రవచనానికి భక్తుల నుంచి భారీ స్పందన లభించింది. వేద పండితులు శ్రీ మారుతి నిర్వహించిన ఈ ప్రవచనం సోమవారంతో ముగిసింది. భక్తుల స్పందన వల్ల మార్గశిర మాసంలో కూడా ఇలాంటి ప్రవచనం కార్యక్రమం నిర్వహించడానికి టీటీడీ ఏర్పాట్లు చేసింది. వేద పండితులు శ్రీ శేషాచార్యులు నెల రోజుల పాటు ప్రవచనం చెబుతారు. ఎస్వీ బీసీ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

# విఎంఆర్డిఏ సంస్థకు సంబంధించిన భూముల కేసుల పై ప్రత్యేక ద్రృష్టిసారించాలి!

## - మెట్రోపాలిటన్ కమిషనర్ పి కోటేశ్వరరావు

వి.ఎం.ఆర్.డి.ఏ : సోమవారం విఎంఆర్డిఏ కార్యాలయంలో జరిగిన న్యాయవిభాగపు సమీక్షా సమావేశంలో వివిధ విభాగాల వారీగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించిన మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ పి. కోటేశ్వరరావు,,. విఎంఆర్డిఏ ఎస్టేట్ విభాగానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులలో సంస్థ కు లబ్ది చేకూరే కేసులను గుర్తించి 50 కేసులకు ఈ నెలాఖరులోగా కౌంటర్ దాఖలు పర్చేలా చూడాలని, మరియు ప్లానింగ్ విభాగంకి సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులలో 75 కేసులకు కౌంటర్ దాఖలు పర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ సమీక్షలో అయన మాట్లాడుతూ సంస్థకు లబ్ధి చేకూర్చే కేసుల విషయంలో ప్రత్యేకమైన ద్రృష్టి సారించాలని, అదేవిధంగా అన్ని కేసులకు సంబంధించి అఫిడవిట్లు మరియు కౌంటర్లు ఈ నెలాఖరుకు దాఖలు చేసి, పరిష్కారం దిశగా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

## - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట : నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం ఉరజం గ్రామంలో రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ శంకుస్థాపన చేశారు సోమవారం పోలాకి మండలం వురజాము గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి భవన నిర్మాణ కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని పేర్కొన్నారు రైతుల పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్నామని అన్ని విధాలా వారిని ఆదుకునే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు ప్రభుత్వ పథకాలు రైతులకు సహాయకారిగా ఉండేవిధంగా పరిపాలన కొనసాగిస్తామని తెలిపారు ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని నేరుగా ప్రజలు ఆయా కేంద్రాలకు వెళ్లి లబ్ధి పొందే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు గతంలో ఏ ఒక్క పని కావాలన్నా ఏ పథకం కావాలన్నా శాసనసభ్యులను మంత్రులను కలిసి తమ గోడును వినిపించుకోవడం జరిగేదని ఆ పరిస్థితి నేడు లేదని స్పష్టం చేశారు ప్రజా సంక్షేమంకు సంబంధించి ఏ పని కావాలన్నా సచివాలయ కేంద్రాలకు వెళ్లి నేరుగా దరఖాస్తు చేసుకుంటే చాలని వారికి లబ్ధి చేకూరుతుందని అన్నారు అలాగే గతంలో రైతులు ఎరువులు గాని విత్తనాలు గాని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు పడే వారని ఆ పరిస్థితిని అధిగమించి ఆయా గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలు ద్వారానే నేరుగా ఇళ్లకే విత్తనాలు ఎరువులు అందజేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని వ్యాఖ్యానించారు ఓరజామ్ లాంటి గ్రామాలలో 80 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రం సచివాలయ కేంద్రము ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి భవన నిర్మాణాలకు నేడు శంకుస్థాపన చేశానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారులు పాల్గొన్నారు

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్నినిర్వహించిన జివిఎంసి అదనపు కమిషనర్ ఆషా జ్యోతి



విశాఖపట్నం :- జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును అదనపు కమిషనర్ ఆషాజ్యోతి టోల్ ఫ్రీ నం.1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు /జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో మొదటవ జోనుకు 01, రెండవ జోనుకు 06, మూడవ జోనుకు 01, నాల్గవ జోనుకు 02, అయిదవ జోనుకు 03, ఆరవ జోనుకు 06, మొత్తము 19 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను కమీషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధికారులకు, జోనల్ కమిషనర్లకు పంపుతూ, స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు ఏ.వి. రమణి, సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వై. మంగపతిరావు, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఎ ఏ.ఒ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ

## - కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షుడు ఎన్.వి.శ్రీనివాస్



విశాఖపట్నం: దశాబ్దాలుగా కాంగ్రెస్ పాలనలో స్థాపించిన అనేక పబ్లిక్ రంగ పరిశ్రమలను బీజేపీ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు దారాధత్తం చేసే దిశగా కుట్రపన్నుతోందని కాంగ్రెస్ లేబర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వీ.శ్రీనివాస్ ఆరోపించారు.రాష్ట్ర పర్యటనలో భాగంగా విశాఖలో పర్యటించిన అయన సోమవారం విశాఖ కాంగ్రెస్ నగర కార్యాలయంలో విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక,కర్షక వ్యతిరేక చట్టాలను అమలుచేస్తోందని దుయ్యబట్టారు.కార్మికులకు అనుకూలంగా కాంగ్రెస్ పాలనలో ప్రవేశపెట్టిన అనేక హక్కులను,చట్టాలను నిర్వేర్యం చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు.రైతులకు వ్యతిరేకంగా చేసిన వ్యవసాయబిల్లులు కేవలం కార్పొరేట్ వర్గాలకే లాభదాయకమన్నారు.భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక,కర్షకవర్గాలకు ఎప్పుడు అండగా ఉంటుందని శ్రీనివాస్ హామీ ఇచ్చారు.అలాగే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి అనుకూలంగా పనిచేస్తోందన్నారు.రాష్టానికి ప్రత్యేక హెూదా సాధిస్తామని అధికారంలోకి వచ్చిన వైసీపీ ఇప్పుడు బీజేపీకి అడుగులకు మడుగులెత్తుతోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచితవిద్యుత్తును కొనసాగించాలని,వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ఆలోచనను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేసారు.ప్రత్యేక హెూదాకోసం పోరాడాలని,పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా సీపీసీ రద్దుచేసి పీఆర్సీ అమలుచేయాలని కోరారు.

అలాగే కాంట్రాక్టు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చెయ్యాలని కోరారు.అనంతరం విశాఖ పార్లమెంట్ అధ్యక్షునిగా నియమితులైన భోగి రమణను మీడియా కు పరిచయం చేసారు.భోగి రమణ మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాలమేరకు పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఏ నారాయణ రావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతువ్యతిరేక బిల్లులు రద్దుచేసేంతవరకూ పోరాడతామన్నారు.సంకు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.ఈ మీడియా సమావేశంలో ఇంటాక్ నాయకుడు ఎమ్.తమ్మి నాయుడు,పీ.రవీంద్ర శ్రీనివాస్,గార్ల చందు,గుత్తలశ్రీనివాస్, జె.ముత్యాలు, సోడాదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

### ఈనెల 25 నుండి ఇళ్ల పట్టాల పంపిణీకి సన్నద్ధం కావాలి

ప్రకారం లబ్దిదారుని షేరు కట్టించుకొని రిజిస్ట్రేషను

చేయాలన్నారు. జాయింటు కలెక్టరు వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ లే అవుట్లలో అప్రోచ్ రోడ్లు, అంతర్గతరోడ్లు, సరిహద్దురాళ్ల ఏర్పాటు మొదలైన పనులను 20వ తేదీ లోగా పూర్తిచేయాలన్నారు. ప్రతి నియోజక వర్గంలో 25 వ తేదీన స్థానిక శాసనసభ్యులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. జనవరి 7 వ తేదీలోగా ప్రణాళిక ప్రకారం పంపిణీ పూర్తిచేయాలన్నారు. సరిహద్దురాళ్లపై ప్లాటు నంబర్లు వేయాలని తెలిపారు. పంపిణీ కార్యక్రమలో గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సేవలు వినియోగించుకోవాలని, పట్టాలపై తప్పులు, దిద్దుబాట్లు లేకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో జి.వి.యం.సి. కమీషను, జి.సృజన, ఐ.టి.డి.ఎ. పిఒ వెంకటేశ్వర్లు, నర్సీపట్నం సబ్ కలక్టరు ఎన్. మౌర్య, రెవిన్యూ డివిజనల్ అధికార్లు కె. పెంచల కిషోర్, జె.సీతారామారావు, ఎల్.శివజ్యోతి, నియోజకవర్గ ప్రత్యేకాధి కారులు,డి.ఆర్.ఒ. ఎ.ప్రసాదు, పరిపాలనాధికారి రామ్మెహనరావు,హౌసింగు, డుమా అదికార్లు, తహశీల్దార్లు హాజరైనారు.

### అమరావతిలోనే రాజధాని

రాజధానిని భాజపా నిర్మించి ఇస్తుందని అన్నారు. ప్రధాని మోదీ ప్రతినిధిగా హామీ ఇస్తున్నానని ఆయన చెప్పారు. అమరావతి రైతులకు ఇచ్చిన ప్లాట్లన్నింటినీ రూ. 2 వేల కోట్లతో భాజపా అభివృద్ధి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరాలంటే రాష్ట్రంలోనూ భాజపాను గెలిపించాలని కోరారు. ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులో డిఫెన్స్ అకాడమీ నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా వీర్రాజు వివరించారు.

### జనవరి 9న జగనన్న అమ్మఒడి రెండో విడత ఆర్థిక సాయం

పాఠశాలల్లో అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల పేర్లు నమోదుచేపట్టామన్నారు. ఈనెల 16న అర్హుల జాబితాను వార్డు, గ్రామ సచివాలయల్లో ప్రదర్శనకు పెడతామన్నారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డురాకూడదనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి... జగనన్న అమ్మఒడి పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ చదువుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ పథకం కింద రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు, ఎయిడెడ్ అన్ ఎయిడెడ్, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువే విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేస్తామన్నారు. ఇప్పటికే జగనన్న అమ్మ ఒడి పథకం కింద మొదటి విడతగా 43,54,600లపైగా లబ్ధిదారులకు రూ.6.336 కోట్లు అందజేశామన్నారు. 2020-21 ఏడాదికి గానూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా, పారదర్శకంగా...అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందన్నారు. ఇప్పటికే అర్హులైన విద్యార్థులు తల్లిదండ్రులు, సంరక్షకుల పేర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 10 తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. ఈ నెల 20 వరకూ ఈ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

పాదర్శకంగా 'జగనన్న అమ్మ ఒడి' అమలు

అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పేర్లను నమోదు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబరు, రేషన్ కార్డు అందజేయాలని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కులం, ప్రాంతం, వివక్ష లేకుండా ఈ పథకం అమలు చేస్తున్నామన్నారు. వచ్చే నెల(జనవరి)9వ తేదీన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిచేతుల మీదుగా జగనన్న అమ్మఒడి రెండో విడత ఆర్థికసాయం అందజేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం షెడ్యూల్ రూపొందించామన్నారు.

| వరుస సంఖ్య | తేదీ | కార్యక్రమం |
| --- | --- | --- |
| 1 | 10.12.2020 నుంచి 20.12.2020 | అర్హులై విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల పేర్ల నమోదు |
| 2 | 16.12.2020 | అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల జాబితాలను వార్డు సచివాలయాలు, గ్రామ సచివాయల్లో ప్రదర్శన |
| 3 | 19.12.2020 | ప్రదర్శనకు ఉంచిన జాబితాలో తప్పొప్పుల సవరణ అనంతరం అదే రోజు సాయంత్రం 6 గంటలకు అమ్మ ఒడి పోర్టల్ ప్రదర్శన |
| 4 | 20.12.2020 నుంచి 24.12.2020 | సంబంధిత పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లతో పాటు వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది చే సవరించిన జాబితా పరిశీలన |
| 5 | 26.12.2020 | తుది సవరణ అనంతరం జాబితాలను వార్డు, గ్రామ సచివాలయాల్లో ప్రదర్శన |
| 6 | 27.12.2020 నుంచి 28.12.2020 | తుది సవరణ జాబితాలను గ్రామ, వార్డు సభల్లో ఆమోదం |
| 7 | 29.12.2020 | గ్రామ సభల ద్వారా ఆమోదం పొందిన జాబితాలను ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లచే ఆన్ లైన్లో పొందుపర్చుట |
| 8 | 30.12.2020 | ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ద్వారా వచ్చిన ఫైనల్ జాబితాలను ఆయా జిల్లా డీఈవోలు.. కలెక్టర్లకు పంపుట |
| 9 | 30.12.2020 | ఫైనల్ జాబితాలను జిల్లా కలెక్టర్ల ఆమోదం తెలుపుట |

ఎటువంటి అవకతవకులలకు, అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్నాయని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.

# వెడ్డింగ్ ఏజెన్సీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

## - శ్రీశ్రీ భవాని వెడ్డింగ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలు పై కె కె రాజు కు వినతి




సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ లో శ్రీ భవాని వెడ్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నో ఏళ్ల నుండీ అన్ని కులాల కి వారికి ఎక్కడలేని విధంగా పెండ్లి సంబంధాలు కుదిర్చి ఎన్నో ఏళ్ల తరబడి నడుపుతున్నాను, విశాఖ పట్నంలో 10,000 కుటుంబాలు వెడ్డింగ్ ఏజెన్సీ పెట్టి జీవనం సాగిస్తున్నామని ఇప్పుడు కరోన రావడంవలన మాకుటుంబాలకు ఉపాది లేక ఇల్లు గడవలేని స్థితిలో వున్నామని వైయస్ జగన్మోహన్ రెడ్డి మమ్మలని అదుకోవలని సోమవారం వెడ్డింగ్ ఏజెంట్ పిల్లీ సుజాత ఆధ్వర్యంలో విశాఖ ఉత్తరనియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో సమన్వయకర్త కె.కె రాజు ని కలిసి వారి సమస్యలు చెప్పుకుని వినతిపత్రం సమర్పించారు. తక్షణమ్మే స్పందించిన కె కె రాజు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ భవాని వెడ్డింగ్ ఏజెంట్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ప్రెసిడెంట్ బండి భవాని, వైస్ ప్రెసిడెంట్ ఆదిలక్ష్మి , సెక్రెటరీ పాపినరాము , జాయింట్ సెక్రటరీ ఎస్ నూకరాజు ,క్యాషిర్ అనూష్ , సుజాత్ ,బీ నాగేశ్వరరావు , ఎమ్ లోకేశ్వరరావు,డిఎస్ రావు ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల బదిలీల్లో రాజకీయం సిగ్గుచేటు: అచ్చెన్న

అమరావతి: వెబ్ కౌన్సెలింగ్ పేరుతో ఉపాధ్యాయ బదిలీల్లో ప్రభుత్వం రాజకీయం చేయడం సిగ్గుచేటని ఏపీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. సీనియారిటీని కాదని తమ వర్గం వారి కోసం వైకాపా ప్రభుత్వం నీచమైన చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన బహిరంగ ప్రకటన విడుదల చేశారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయులు రోడ్డెక్కి నిరసన తెలిపేలా వైకాపా సర్కారు చేసిందని అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ ఆన్‌లైన్ బదిలీ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ముందుకెళ్లడం ఎవరికోసమని నిలదీశారు.

బదిలీ ప్రాంతాలను బ్లాక్ చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న టీచర్లను అరెస్టు చేయడం దారుణమని అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని ఆక్షేపించారు. డీఆర్సీ, పీఆర్సీ, ఐఆర్ లతో పాటు జీతాల చెల్లింపు సక్రమంగా చేయకుండా ఉపాధ్యాయులను మోసగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా సంఘాలు, తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నా పాఠశాలలు తెరిచి వందలాది మంది టీచర్లు, విద్యార్థులు కరోనా బారిన పడేలా చేశారని ప్రభుత్వ నిర్ణయాన్ని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. తక్షణమే వెబ్ కౌన్సెలింగ్ రద్దు చేసి మాన్యువల్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎబివిపి విభాగ్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ గా లొడగల అచ్చిబాబు

భీమునిపట్నం : ఈ నెల 11,12,13 తేదిలలో తాడేపల్లిగూడెం లో జరిగిన ఎబివిపి ప్రాంత అభ్యాసవర్గంలో ఎబివిపి విభాగ్ ఎస్ ఎఫ్ డి (స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్) కన్వీనర్ గా నియమించడం చాలా ఆనందంగా ఉందని లొడగల అచ్చిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో జోనల్ ఇంచార్జ్ గా, నగర కార్యదర్శిగా,భాగ్ కన్వీనర్ గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,జిల్లా కో కన్వీనర్ గా,జిల్లా కన్వీనర్ గా భాద్యతలు నిర్వర్తించానని ,ప్రస్తుతం విభాగ్ ఎస్.ఎఫ్ డి కన్వీనర్ గా భాద్యత స్వీకరించానని అన్నారు.అలాగే విద్యార్థులు యొక్క సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం పని చేస్తాననీ అదేవిధంగా నా పై నమ్మకం ఉంచి ఇంత పెద్ద భాద్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదములు తెలిపారు.

## అగ్నికి ఆహుతైన కూరగాయల దుకాణం


.షాపు దగ్ధమౌతున్న దృశ్యం

నాతవరం : నాతవరం మండలం చమ్మచింత గ్రామానికి చెందిన నాగులపల్లి దేముడుకు చెందిన కూరగాయల దుకాణం ఆదివారం రాత్రి అగ్నికి ఆహుతైంది. దీంతో 30వేలపైగా నష్టం జరిగిందని యాజమాని తెలిపారు.

## సమీకృత వ్యవసాయ పరివర్తన పథకంపై రైతులకు అవగాహన

గొలుగొండ : సోమవారం ఆంధ్రప్రదేశ్ సమీకృత వ్యవసాయ పరివర్తన పథకంపై సిహెచ్.నాగాపురం గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు నీటి సంఘాలు ఏర్పాటు కమిటీలు, నీరు పొదుపు గురించి వివరించడం జరిగింది.


## భక్తులతో రద్దీగా మారిన శివాలయాలు



దేవరాపల్లి : కార్తీక శుద్ధ సోమవతి అమావాస్య సందర్భంగా మండలంలోని పలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తిమిరాం శివాలయంలో ఆలయ అర్చకులు పాకల కామేశ్వరరావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు శారదా నదిలో స్నానాలు ఆచరించి స్వామివారికి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

## విద్యార్థులు బహుముఖంగా రాణించాలి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : విద్యార్థులు బహుముఖంగా రాణిస్తూ తమ నైపుణ్యాలను ప్రస్పుటం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ ఇంజినింగ్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జనరల్ ఇంట్రెస్ట్ టాపిక్స్ అవెన్యూ (గీతా) పోస్టర్‌ను ఆయన సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, సాంకేతికతను లాభదాయకంగా నిలుపుకుంటూ వర్చువల్ విధానంలో కార్యక్రమాలను నిర్వహిం చడం పట్ల విద్యార్థులను అభినందిచారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి 7 గంటలకు టెక్ టాక్స్‌ను నిర్వహిస్తారు. కార్యక్రమంలో విద్యార్థి కన్వీనర్ ఏ.వినీల్ జడ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కోన రామారావు



పరవాడ: పరవాడ మండలము రావాడ పంచాయతీ శివారు ధర్మా రాయుడు పేట పరిధి వీరన్న కాలనీ కి పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ అదేశాలుతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మూడు లక్షల రూపాయలు మంజూరు అయినవి.

ఈ పనిని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రావాడ ఎంపీటీసీ అభ్యర్థి బంధం నాగేష్, వైసిపి గ్రామ అద్యక్షులు కావలి వాసు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ పల్ల గోవిందు, తోట పవన్ ,కరగాని గంగరాజు ,షేక్ మౌలాలి ,మోటూరు వీరు నాయుడు ,కాంట్రాక్టర్ సిహెచ్ సుందర్ రావు మరియు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## ఆదివాసేతరులు అక్రమ నిర్మాణాల పైన అధికారుల మౌనం దేనికి సంకేతం



పాడేరు : పాడేరు మండలం గుత్తులపుటు లో ఆదివాసేతరుల అక్రమ నిర్మాణాలపై, అధికారుల మౌనం దేనికి సంకేతమని ఆదివాసి జెఏసి జిల్లా కన్వీనర్: రామారావు దొర, కో కన్వీనర్:కూడా రాదాక్రిష్ణ. ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గుత్తులపుట్టు లో ఆదివాసేత రుడైన, అస్కిర్ తో పాటు అనేకమంది అక్రమ నిర్మాణాలు చేస్తుండగా ఆదివాసి జేఏసి ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయడం జరిగిందని, వారన్నారు. ఆదివాసి ప్రాంతంలో ఆదివాసేతరులు అక్రమ కట్ట డాలు రోజు రోజుకి పెచ్చు మీరుతున్నా రాని, అక్రమ కట్టడాలు నిలుపుదల చేయడం లో అధి కారులు పూర్తిగా మౌనం వహిస్తున్నారని, అధి కారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు యథే చ్ఛగా సాగుతుందని, వార న్నారు. ఆదివాసి ప్రాంతంలో అక్రమ కట్టడాలు అధికారులు నిలుపుదల చేయక పోతే, జేఏసీ ఆధ్వర్యంలో మరో ఉద్యమం ఆదివాసి ప్రాంతంలో రగులు తుందని, హెచ్చరించారు. తక్షణమే అధి కారులు స్పందించి, ఆదివాసీ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను నిలుపు దల చేయాలని, ఆదివాసి జెఏసి డిమాండ్ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో, గుత్తులపుట్టు జేఏసీ నాయకులు కే రామ లింగం ,ఏ ప్రసాద్ ,ఆర్ రాంబాబు, పి కంటేఎస్, ఎం నాగేంద్ర, వి గణేష్, కె.మహేష్ ప్రసాద్, డి కృష్ణమూర్తి, ఏం ప్రవీణ్ ,సన్యాసిరావు, సిహెచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయాలి

### -సౌత్ ఏసీపీ రామాంజనేయరెడ్డి కి వినతి



గాజువాక: శ్రీనగర్ లో నివాసం ఉంటున్న అప్పికొండ అచ్చియమ్మ, భర్త అప్పికొండ నాగరాజులపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భాదితులకు న్యాయం చేయాలంటూ గాజువాక సౌత్ ఏసీపీ రమంజనేయరెడ్డి కి వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాకిరేవు రజక సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో భాదితులు గాజువాక పోలీస్టేషన్ లో ఏసీపీ ని కలిసి సమస్య ను వివరించారు. గత 30 సంవత్సరాలుగా రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా దంపతులు అప్పికొండ అచ్చియ్యమ్మ, నగరాజులకు చెందిన 52 గజాలు ఇంటి స్థలం కొంత ఆక్రమణలకు గురైన వివాదంలో కొంత మంది అగ్రకులాల చెందిన వారు దౌర్జన్యానికి పాల్పడి జీవనం సాగిస్తున్న లాండ్రి బల్ల ఇస్త్రీ పెట్టి లను ధ్వంసం చేసి కులం పేరుతో దుర్భాషలు ఆడడమే కాకుండా, ఇల్లు మెట్లు కూడా సగం వరకు దౌర్జన్యంగా పగలగొట్టారని జాగరపు శ్రీను తెలిపారు. ఈ సంఘటన లో భాదితులకు న్యాయం చేయాలని కోరుతూ చాకిరేవు సంఘం తరుపున సౌత్ ఏసిపి రామాంజనేయరెడ్డి కు, గాజువాక తాహాశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. నష్టపోయిన వృత్తి సామాగ్రి, ఇంటి పైకప్పు మీద వెళ్ళడానికి మెట్లు,52 గజాల స్థలం సర్వే చేయించి వాళ్ళకి స్థలం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అన్నారు. ఏసీపీ కు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువ శ్రీ, అప్పికొండ నాగరాజు ,చలపాక అప్పారావు మహిళలు తదితరులు ఉన్నారు.

## పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడికి సత్కారం



గాజువాక : నగరానికి విచ్చేసిన పుధేచేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణ రావుని గాజువాక నియోజకవర్గం 64వార్డ్ వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు మీరా శాలువా కప్పి పుష్ప గుచ్ఛాన్నిచి గౌరవంగా సత్కరించారు. విశాఖ విమానాశ్రయం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో 3సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై ది బెస్ట్ ఎమ్మెల్యే అవార్డ్ గ్రహీత గా నిలిచి, 25 సంవత్సరాలు గా యానాం ప్రజలకు సుదీర్ఘంగా ఎనలేని సేవలందిస్తున్నారని అన్నారు. పుధిచేరి ఆరోగ్య శాఖ మంత్రివర్యులుగా సేవలు అంది స్తున్న మంత్రి మల్లాడి కృష్ణా రావు మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిన్నట్లు మీరా తెలిపారు. సత్కరించిన వారిలో ఇసుకపట్ల, ముంతజ్ బేగం, రామశాస్త్రీ, రాజ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల పద్మ ఆధ్వర్యంలో వన భోజనాలు



సబ్బవరం : వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల పద్మ ఆధ్వర్యంలో వన భోజనాలు మండలంలోని పెదయాతపాలెం దరి వెలసిన భువనేశ్వరి ఆలయంలో దగ్గర కార్తీక మాసం ఆఖరి సోమవారం రోజున వన సమారాధన శ్రీ గణేష్ దుర్గా నగర్ వాసులంతా వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల పద్మ ఆధ్వర్యంలో జరిగింది ఈ వనబోజనాలకి బి.పద్మ పాల్గొని స్వహస్తాలతో అందరికి భోజనాలు వడ్డించ్చా రామె ఈ సందర్భంగా వైసీపీ మహిళా నాయకురాలు బి.పద్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో వన సమారాధన చేయుట గొప్ప విశేషమని అందులో ఉసిరిచెట్టు కింద భోజనం చేయడం మంచిది అన్నారు అందులోనూ భువనేశ్వరి దేవి మాత సన్నిధిలో భోజనం చేయడం శుభం జరుగుతుందని ఆమె అన్నారు అదృష్టం కూడా ఈ వన భోజన కార్యక్రమంలో శ్రీ గణేష్ దుర్గా నగర్ వాసులంతా పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అఖండ దీపారాధన



భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్ లో ఉన్న షిరిడీ సాయి మందిరం లో కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు శేషగిరి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ఈ అఖండ దీపారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## షాడో షాటో కాన్ కరాటే అసోసియేషన్ విద్యార్థులకు పతకాలు

భీమునిపట్నం: అనకాపల్లి, నారాయుడి పాలెం ఎంపియుపి స్కూల్ లో నిజి షాటో కాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో భీమిలి కి చెందిన షాడో షాటో కాన్ కరాటే అసోసియేషన్ కు చెందిన విద్యార్థులు పతకాలు సాధించినట్లు ఆ అసోసియేషన్ ఫౌండర్ %డ% చీఫ్ కోచ్ ముగడ. వెంకటరమణ యాదవ్ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ కరాటే పోటీలో మా అసోసియేషన్ నుంచి 5గురు విద్యార్థులు పాల్గొనగా వారిలో ముగ్గురు పి.అజయ్ (ఎల్లో బెల్టు) 45కేజీల కాటస్ విభాగంలో తృతీయ స్థానం కు, కాంస్య పతకం, పి.గౌతమ్(ఎల్లో బెల్టు) 30 కేజీల కాటస్ విభాగంలో ద్వితీయ స్థానం కు వెండి పతకం,కుమితే లో తృతీయ స్థానం కు కాంస్య పతకం, అదేవిధంగా పి.మనోజ్( వైట్ బెల్టు) 40కేజీల విభాగంలో తృతీయ స్థానం కు కాంస్య పతకం సాధించినట్లు చెప్పారు.ఈ టోర్నమెంట్ లో మొత్తం 350మంది విద్యార్థులు పాల్గొ న్నారనీ, భీమునిపట్నం విద్యార్థులు కు అసోసి యేషన్ కు చెందిన కె. సదారావు, కె.రోహిత్ టీం లీడర్లు గా వ్యవహరించారనీ చెప్పారు.ముగ్గురు విజేతలను అసోసియేషన్ ప్రెసిడెంట్ హాసిని ఎస్టేట్స్ అధినేత ఎ వి వర్మ రాజు, సెక్రటరీ కలింగా రాజు, డాక్టర్ ఆదిత్య లు అభినందించారు.

## 65వ వార్డులో ఘనంగా అన్నసమారాధన



గాజువాక : జీవీఎంసీ 65వవార్డు భానోజి కాలనీలో శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా భక్తులకు అన్న సమారాధన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక 65వవార్డు జనసేన- బీజేపీ బలపర్చిన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థిని రెయ్యి రత్న పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రెయ్యి రత్న మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని, అప్పుడే మనశ్శాంతి తో పాటు,సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని భావి తరాలకు తెలియజేయాలని కోరారు. కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నసమా రాధన కార్యక్రమం అభినందనీయమన్నారు. పరమ శివుని ఆశీస్సులు ఎల్లపుడు వార్డ్ ప్రజ లందరూ పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయ కమిటి ప్రతి నిధులు తుంపాల తాతారావు, గుణ శ్రీనివాస రావు, ఎన్నేటి కనకరావు, ఎన్నేటి సారధి, వెంపాడా శివ, వెంపాడా రాజు, ఆర్మీ చిన్న, ఇళ్ల నూకరాజు, దేముడు అప్పారావు, కులుకురి కృష్ణ, జన సైనికుడు లవేటి వాసు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. et-central-wat-23-2020, తేదీ. 08.12.2020

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో KK లైను మల్లివీడు, లక్కవరపు కోట మరియు శృంగవరపుకోట స్టేషన్లు కొత్త డబ్లింగ్ లైనుకు సంబంధించి మిసిలేనియస్ ప్లాట్ఫారం బ్యాలన్స్ పనులు.

**సుమారు పని విలువ:** ₹ 2,49,75,358.84, బయానా: ₹ 2,74,900/-.

(2) టెండరు ప్రకటన నెం. et-central-wat-24-2020, తేదీ. 08.12.2020

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో KK లైను పైన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు / కోరాపుట్ వారి పరిధిలో ప్రస్తుతమున్న RCC హ్యూమ్ పైపు బ్రిడ్జి నెం. 484 కి.మీ. 155/6-7 వద్ద మరియు బ్రిడ్జి నెం. 634 కి.మీ. 209/23-24 వద్ద నున్నవి పటిష్టం చేయుట.

**సుమారు పని విలువ:** ₹ 19,26,781.02, బయానా: ₹ 38,500/-.

(3) టెండరు ప్రకటన నెం. eT-central-wat-25-2020, తేదీ. 08.12.2020

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఇంజనీరు (సెంట్రల్) / వాల్తేరు వారి పరిధిలో KK లైను నందు క్యాచ్ నీటి కాలువలు, ప్రక్క కాలువలు డిసిల్టింగ్ చేయుట, ప్రోక్లెయిన్ మిషన్ ఏర్పాటు చేయుట.

**సుమారు పని విలువ:** ₹ 60,48,154.01, బయానా: ₹ 1,21,000/-.

పని పూర్తి చేయు కాలం: 12 నెలలు (అన్ని టెండర్లు కొరకు).

**టెండరు ముగింపు తేదీ & సమయం:** 30.12.2020న 1330 గంటలకు (అన్ని టెండర్లు కొరకు).

ఇట్టి ఇ-టెండర్లుకు పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా పంపే మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-415/L/20-21

# విజయభాను

## సంస్కృతి, కళలతో వ్యక్తిత్వ వికాసం

1991 జూలై 7న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ద్వితీయ స్నాతకోత్సవ సందర్భంలో అప్పటి ప్రధాని పీవీ స్నాతకోపన్యాసమిది. హైదరాబాద్ భారతదేశానికే స్థూల ప్రతిరూపంగా విరాజిల్లుతున్నదని ప్రస్తుతిస్తూ, ఈ నగరంలో వివిధ మతాలు, భాషలు, సంప్రదాయాలు సమైక్యంగా వర్ధిల్లుతు న్నాయని గుర్తు చేశారు. సమైక్యతాభావాన్ని రాజకీయరంగానికే పరిమితం చేయకూడదనీ, అలాంటి సమైక్యతలో పరిపూర్ణత లోపించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సాంస్కృతిక సమైక్యత వల్లనే నిజమైన భావ సమైక్యత సిద్ధిస్తుందనీ, వివిధ భాషలు, మతాలు, సంప్రదాయాలు సమైక్యమైనప్పుడే సమధిక సుస్థిరత, సంపూర్ణ సమైక్యత నెలకొంటాయని పీవీ వివరించారు. కళలు, ప్రసార మాధ్యమాలు ప్రజలను పెడమార్గం పట్టించకూడదని, ఈ విషయంలో విజ్ఞులు సర్వదా అప్రమత్తంగా ఉండాలని ఆయన హితవు పలికారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ సి.నారాయణరెడ్డిగారు నన్ను కలిసి స్నాతకోత్సవం గురించి ప్రస్తావించి ఆహ్వానించినప్పుడు వారి మాట కాదనలేకపోయాను. ఇందుకు ప్రధానంగా రెండు కారణాలున్నాయి. మొదటిది- ప్రఖ్యాత కవులు, అత్యున్నత జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలైన సి.నారాయణరెడ్డిగారు నా చిరకాల మిత్రులు. ఈ విశిష్ట విశ్వవిద్యాలయ కార్యకలాపాల ప్రగతి గురించి ఆయన వివరించినప్పుడు నేను సంతోషించాను. రెండవ కారణం-ఆంధ్రప్రదేశ్‌కు, అందులోనూ హైదరాబాద్ నగరానికి రావడం నాకు ఎప్పుడూ ఆనందప్రదమే. నా స్వగ్రామం ఈ రాష్ట్రంలోనిదే. అక్షరాలు దిద్దుకున్నది ఈ గడ్డ మీదే. దేశ సేవకు తొలి అడుగులు వేసిందిక్కడే. ఇక్కడున్న మిత్రులనూ, సహచరులను కలుసుకునే అవకాశం కలుగుతుందనే కోరికతో కూడా ఈ ఆహ్వానాన్ని అంగీకరించాను.

హైదరాబాద్ భారతదేశానికే స్థూల ప్రతిరూపంగా విరాజిల్లుతున్నది. ఈ నగరంలో వివిధ మతాలు, భాషలు, సంప్రదాయాలు సమైక్యంగా వర్ధిల్లుతున్నాయి. దేశవ్యాప్త భాషగా ప్రవర్తిల్లే ఉర్దూ ఈ నగరంలో ప్రత్యేక స్థానాన్ని వహిస్తున్నది. వాస్తవానికి ఉర్దూకూ, హైదరాబాద్ సంస్థాన చరిత్రకూ అవినాభావ సంబంధం ఉంది. ఉర్దూ మాధ్యమంగా 1919లోనే బోధన ప్రారంభించి, దేశంలోనే ఇందుకు ఆదర్శంగా నిలిచిన ఉన్నత విద్యాసంస్థ హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం.

విశాల భావసరళి లోపించినప్పుడు వైషమ్యాలు పెరుగుతాయి. ప్రతికూల వైఖరి, అమిత్రభావం ఇనుమడిస్తాయి. క్రమంగా ఘర్షణలు ఏర్పడుతాయి. దౌర్జన్యాలు చెలరేగుతాయి. ఈ మాదిరి అవాంఛనీయ పరిస్థితులు ప్రపంచంలోని అనేక దేశాల్లో తలెత్తుతూనే ఉన్నాయి. హింసాప్రవృత్తి విజృంభించి శాంతియుత ప్రజా జీవనాన్ని భంగపరుస్తున్నది. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులు, అంతకంటే విలువైన ప్రాణాలు ఆవిరవుతున్నాయి. ఏ దేశానికీ ఈ పరిస్థితి వాంఛనీయం కాదు. అందులోనూ, భారతదేశంలాంటి వర్ధమాన దేశం ఇలాంటి పరిస్థితుల వల్ల విపరీతంగా నష్టపోతుంది. ఆరోగ్యం, జనాభా, ఉపాధి మొదలైనరంగాల్లో ఏర్పడుతున్న సమస్యలను సంఘీభావంతో, సమష్టి దృక్పథంతో ఎదుర్కోవలసిన ఈ తరుణంలో సమాజ ప్రగతిని కుంటుపరిస్తే దేశం తట్టుకోలేదు. ఈ సత్యాన్ని గ్రహించి చిత్తశుద్ధితో దేశాభ్యుదయం కోసం సుసంఘటితంగా కృషిచేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ముఖ్యంగా యువకులు, విద్యార్థులూ ఈ బృహత్తర కార్యక్రమంలో తమ వంతు పాత్రను త్రికరణశుద్ధితో నిర్వహించవలసి ఉంది. ఒక సందర్భంలో వివేకానందుడు 'భారతదేశ ధూళి నాకు పరమ పవిత్రం. భారతదేశం నాకు పవిత్ర క్షేత్రం. ఈ దేశం ఉద్ధరణ చెంది తీరుతుంది. ఏ బాహ్యశక్తి ఈ దేశాన్ని ఇంక నిరోధించలేదు' అని ఉద్ఘాటించారు. ఆ మహనీయుని ఆకాంక్షకు చెరిగిపోని ఆకృతి కలిగించే బాధ్యత పౌరులందరిది. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలోనూ, జాతిని శక్తిమంతంగా పునర్నిర్మించడంలోనూ యువకులు ప్రధాన భూమికను వహించవలసిన సమయం ఇది. 18 ఏండ్లకే ఇప్పుడు ఓటుహక్కు చేకూరుతున్నది. దేశాధికారాన్ని నిర్ణయించే అవకాశం కూడా వారికి ఉంది. దేశంలో సాంకేతిక విద్యావ్యాప్తికి నాడే పండిత నెహ్రూ పునాదులు వేశారు. భారతదేశం శీఘ్రగతిన అభివృద్ధిచెంది, పురోగామి దేశాలతో సరితూగాలంటే దేశంలో వైజ్ఞానిక విద్య ఎక్కువగా వ్యాప్తి కావాలని ఆయన భావించారు.

## నియోజకవర్గ సమస్యలు పై గ్రీవిన్స్ నిర్వహించిన కె కె రాజు



సీతమ్మధార : సోమవారం ఉత్తర నియోజకవర్గ వై కా పా కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పలు సమస్యలు పై గ్రీవిన్స్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో గల పలువురు వారి సమస్యలను కె కె రాజు కు చెప్పుకోగా కొన్ని సమస్యలు పైవెంటనే అధికారులతో మాట్లాడారు. మరికొన్ని సమస్యలు పై వినతిపత్రంలు తీసుకొని పై సంబంధించిన శాఖకు పంపించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## పోర్టు స్టేడియంలోకి వాకర్స్ ను అనుమతించాలని కె కె రాజు కు వినతి



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో ఉన్న పోర్ట్ స్టేడియంలో కరోన సమయం నుండి వాకర్స్ ను అనుమతించలేదు ప్రస్తుతం కరోన తీవ్రత తగ్గింది కావున వాకర్స్ కు పోర్ట్ స్టేడియంలో కి అనుమతించాలని నియోజకవర్గ పరిధిలో గల కార్పొరేటర్ అభ్యర్థులు, నాయకులు కలిసి వెళ్లి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్య పై కె కె రాజు స్పందింస్తూ పోర్ట్ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా అనుమతి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ అభ్యర్థులు అనిల్ కుమార్ రాజు, కటుమూరి సతీష్, అల్లు శంకర రావు, వావిలపల్లి ప్రసాద్, పైడి రమణ, నీలి రవి తదితరులు పాల్గొన్నారు.

# 54 వ వార్డులో అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించిన కార్తీక్ కుట్టా



కంచరపాలెం : 54వ వార్డ్ లో మర్రిపాలెం మహారాణి వీధిలో నాలుగో కార్తీక సోమవారం సందర్భంగా జై భీమ్ జై రామ్ సంక్షేమం సంఘం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు కార్తీక్ కుట్టా ముఖ్య అతిథిగా హాజరై అన్నసంతర్పణ కార్యక్రమన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఉప్పాడ శేఖర్, మరియు కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభుని దీపోత్సవం



భీమునిపట్నం : పద్మనాభం. మండలం పద్మనాభం ఆనంతుని గిరి పై వెలసిన అనంత పద్మనాదుని దిపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక, క్రిడా, యువజనాభివృద్ది శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలోసింహాచలం దేవ స్థానం చైర్ పర్సన్ సంచయిత, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్దాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ హ్యూమన్ రైట్స్ డే



పెద్దాపురం : తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా జిల్లా అధ్యక్షులు దివిలి సతీష్ ఆధ్వర్యంలో.. మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పెద్దాపురం వైస్సార్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నెక్కిటి సాయి మాట్లాడు మాట్లాడుతూ..మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని వ్యక్తి హక్కుల ప్రాముఖ్యత కోసం తెలియజేసారు ఆంధ్రప్రదేశ్ లో హ్యూమన్ రైట్స్ కోర్ట్ స్థాపించాలి అని ఆయన అన్నారు. హ్యూమన్ రైట్స్ మిషన్ పెద్దాపురం వైస్సార్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సాయి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో.. టీడీపీ. రంది సత్యనారాయణ.. జిల్లా హ్యూమన్ గౌరవాధ్యక్షులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అధ్యక్షులు.. సుబ్రహ్మణ్యం.మండల అధ్యక్షులు. మురళి.. జిల్లా సెక్రటరీ.. రమణ. ట్రెజరర్..దుర్గాదేవి. సిద్దూ.. కుమార్ గౌడి వీరాబాబు.సాయికృష్ణ.. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటం సేవా లక్ష్యంగా పని

### ఎలక్ట్రికల్ వర్కర్స్ ఏర్పడి 25 ఏళ్లు జెండా ఆవిష్కరణ



పెద్దాపురం : పోరాటం సేవా లక్ష్యంగా ఎలక్ట్రికల్ యూనియన్ పని చేసిందని, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంఘం సభ్యులందరికి అభినందనలు తెలుపు తున్నామని సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాధం అన్నారు. 25 ఏళ్ళ ఉద్యమ సందర్భంగా యాసలపు సూర్యారావు భవన్ లో సంఘం అధ్యక్షులు తాడి శెట్టి గంగ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సంఘం ఏర్పాటులో కీలక భూమిక పోషించిన, సంఘ గౌరవాధ్యక్షులు చింతల సత్య నారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చల్లా విశ్వనాధం మాట్లాడుతూ పెద్దాపురం పట్టణంలో అనేక సంఘాలకు స్ఫూర్తి దాయకంగా ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నిలిచిందని అన్నారు. పోరాటము, సేవ రెండు కళ్ళుగా ఉద్యమం నిర్మించి అనేక మందికి సహాయ సహకారాలను సంఘం నుండి అందించారని అన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సంఘ సభ్యులు ప్రత్యక్షమయ్యి పని చేసే వారని అన్నారు. ఈ వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులు చట్టాలను కాలరాసేస్తున్నారని అన్నారు. కార్మిక హక్కులు చట్టాల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంకా చంటి, నాళం శ్రీను, షేక్ బాషా, కందికట్ల దుర్గా ప్రసాద్, షేక్ ఇబ్రహిం, పెదిరెట్ల విష్ణు, సిరపురపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

### నర్సీపట్నం ఏరియా పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నర్సీపట్నం : క్రైస్తవ సోదరులకు పాస్టర్లకు వారి కుటుంబాలకు ప్రత్యేకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు అని నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తెలియజేశారు సోమవారం నర్సీపట్నం ఆధ్వర్యంలో పాస్టర్ కుటుంబాల క్రిస్టమస్ వేడుకలు సుందర్రావు చర్చిలో నిర్వహించారు ఈ సందర్భంగా ఏరియా లో ఉన్నటువంటి ఉన్నటువంటి పాస్టర్లు వారి కుటుంబాలతో సహా హాజరవడం జరిగింది సమాజానికి మేలు చేసే విధంగా మంచి చేసే విధంగా అందరూ సహకరించాలని ఎమ్మెల్యే వారిని కోరారు గ్రౌండ్ కు సంబంధించిన స్థలం మంజూరు చేయాలని పాస్టర్స్ ఫెలోషిప్ నుండి ఒక వినతి పత్రాన్ని సమర్పించారుసంఘం వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జి సుందర్రావు, రెవరెండ్ డాక్టర్ జే ఆశీర్వాదం, సహోదరుడు ఏం కృపారావు, సలహాదారులుగా ప్రేమ్ కుమార్, పాస్టర్ పాస్టర్ ప్రమోద్ కుమార్, పాస్టర్ వి పాల్ తో దైవానందం,తోపాటు అధ్యక్షులు పాస్టర్ వైస్ ప్రెసిడెంట్ పి సామెల్ , పాస్టర్ డానియల్( సెక్రటరీ) కోశాధికారిగా పి రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నర్సీపట్నం నుండి బాప్టిస్ట్ సంఘం అధ్యక్షురాలు జోన్స్ అమృతవల్లి ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బిషప్ డాక్టర్ జీవన్ రాయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం' 'అనే కార్యకమం



విశాఖపట్నం : జీవీఎంసీ జోన్ 3 వార్డ్ 33 అల్లిపురం శాఖా గ్రంధాలయం లో 14 నవంబర్ 2020 నుండి 14 నవంబర్ 2021 వరకు "చదవటం మాకిష్టం "అనే కార్యకమం నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమం లో భాగం గా ప్రతీ ఆదివారం 3తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పుస్తకాలు చదవటం వలన భవిష్యత్ కు కలిగే ప్రయోజనాలు, ప్రాముఖ్యత గురించి మరియు విజ్ఞానం పెంచుకోవటం కోసం పుస్తక పఠనం ఎంతో దోహదం చేస్తుందని వార్డ్ ఎడ్యుకేషన్ డాటప్రోసెసింగ్ సెక్రటరి ప్రమీల, లైబ్రరియన్ వి వి లక్ష్మి విద్యార్థులకు వివరించడం జరిగింది.

## నాటుసారా క్రయవిక్రయాలు చేపడితే చర్యలు

### కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర



పట్టుబడిన వ్యక్తి

కొయ్యూరు : నాటు సారా క్రయవిక్రయాలు చేపడితే చర్యలు తప్పవని కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం నాటుసారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కొయ్యూరు గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్న గడుతూరి జోగారావు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి 25 లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకున్నారు. సారా క్రయవిక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## పర్యాటక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు





భీమునిపట్నం: పేద ప్రజలను ఆదుకుంటున్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సేవలు అబినందనీయమని పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక చిన్న బజార్ డచ్ రోడ్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ నాలుగవ వార్షికోత్సవానికి పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సహాయం చేసిన వారే నిజమైన మానవత్వం కలవారనీ అలాంటి వారు మనకు అరుదుగా కనబడుతూ ఉంటారని అలాంటి అరుదైన వ్యక్తి శ్రీరాం అని అన్నారు. ప్రజలకు సేవ చేసే ఎవరికైనా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆనంతరం పేద మహిళకు కుట్టు మిషన్లు, వృద్దులకు రగ్గులు, వికలాంగులకు ట్రై సైకిల్ , క్రీడా కారులకు టీషర్ట్ లు నగదు సాయాన్ని మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇన్ కంటాక్స్ అడిషనల్ కమిషనర్ యు మినీ చంద్రన్ మాట్లాడుతూ కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సేవలు మరింత మందికి అందాలని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి మాట్లాడుతూ పేదలకు అన్నదానం తో పాటు రోడ్డు పక్కన ఉన్న అభాగ్యులకు రగ్గులు,బ్లైండ్ స్కూలుకు ఏడాది ఉచిత రేషన్, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు కు ప్రోత్సాహం అందజేత, అలాగే ఉచిత మందులు పంపిణీ, లాక్ డౌన్ సమయంలో అనేకమందికి నిత్యా వసర సరుకులు, కూరగాయలు పంపిణీ తదితర కార్యక్రమాలు చేసామని అన్నారు. వచ్చే సంవత్సరం పోటీ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తామని అన్నారు. ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు కలిగొట్ల భానోజీరావు లక్షా నలబై వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డ్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థిని డాక్టర్ లక్ష్మి ప్రియాంక, మూడవ వార్డ్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థిని మైలపల్లి భారతి, డాక్టర్ శ్రావణ్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు కెఎస్ఎన్ మూర్తి, కె. బానోజీ రావు, కె.శ్రీనివాస రావు,వైసిపి నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు, ఎస్. కరుణాకర్ రెడ్డి, మైలపల్లి.లక్ష్మణ రావు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, సి హెచ్ గౌరి నాయుడు, ఆర్.ప్రభాకర్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నాతవరం : మండలంలో గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 85 గ్రామ వాలంటీర్ల పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఇన్‌చార్జ్ ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈ నెల 11 నాటికి 18 ఏళ్లు దాటి 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్న అభ్యర్థులు ఈ నెల 15 సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వీరికి ఈ నెల 17, 18 తేదీల్లో తమ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. పంచాయతీల వారీగా ఖాళీల వివరాలను ఆయన తెలియజేశారు. నాతవరంలో 7, ఎంబి.పట్నంలో 1, చమ్మచింతలో 4, వైడిపేటలో 8, గన్నవరంలో 3, మన్యపురట్లలో 4, గునుపూడిలో 7, సరుగుడులో 2, శృంగవరంలో 2, డి.యర్రవరంలో 7, ఎం.బెన్నవరంలో 7, గొలుగొండపేటలో 8, గుమ్మడుగొండలో 11, వల్సంపేటలో 5, పికెగూడెంలో 2 పోస్టులు భర్తీ చేస్తామని ఆయన తెలిపారు.

## సరికొత్త క్యాస్ట్రల్ పవర్ 1 అల్టిమేట్ ను ఆవిష్కరించిన క్యాస్ట్రల్ ఇండియా

విశాఖపట్నం: వినియోగదారులకు అందుబాటులో సిరికొత్త క్యాస్ట్రోల్ పవర్ వన్ అల్టిమేట్ ను క్యాస్ట్రో ఇండియా ఆవిష్కరించిందనిక్యాస్ట్రోల్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సాంగ్ వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫుల్ సింథటిక్ సాంకేతికతతో ఈ ప్రీమియం శ్రేణి ల్యూబ్రికెంట్స్ వృద్ధి చేయబడ్డాయని, బైర్లు స్పోర్ట్స్ బైక్ లుకు 10 డబ్ల్యూ 50 ఎంపికలలో స్కూటర్లకు 5 డబ్లూ 40 లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. విశిష్టమైన ఫైవ్ ఇన్ వన్ ఫార్ములా పై ఆధారపడింది. తిరుగులేని పనితీరును అందించేలా బైక్ ను సన్నద్ధం చేసేందుకు వీలుగా ఇది రూపొందించబడిందని మోటార్ సైకిల్ పర్ ఫార్మన్స్ ఔత్సాహికులకు కోసం డిజైన్ తయారు చేసినట్లు తెలిపారు.

## ఉబ్బెటి రామకోటేశ్వరరావు కు

# 'గురు బ్రహ్మ' రాష్ట్ర స్థాయి అవార్డు



గాజువాక: విశాఖ మన్యం గిరిజన ముద్దు బిడ్డ ఉబ్భెటి రామకోటేశ్వరరావుకు 'గురు బ్రహ్మ 'రాష్ట్ర స్థాయి అవార్డు వరించింది. గత 38 సంవత్సరాలుగా ప్రాధాన ఉపాధ్యాయులుగా, విధ్యా రంగానికి సామాజిక బాధ్యత తొ గిరిజన ప్రాంతాల్లో సేవలు అందించిన రిట్కైర్డ్ ఉపాధ్యాయుడు ఉబ్భెటి రామకోటేశ్వరరావు సేవ టలను గుర్తించి మదర్ థెరిస్సా సేవా సంస్థ ఈ అవార్డు కు ఎంపిక చేసింది. ఆదివారం సాయంత్రం విశాఖపట్నం పౌర గ్రంథాలయ లో సంస్థ వ్యవస్థాప అధ్యక్షుడు కే.కృష్ణ మూర్తి అధ్వర్యంలో మీడియా రాష్ట్ర స్థాయి చైర్మన్ సన్ ముర్తి చేతులు మీదుగా రిట్కైర్డ్ ఉపాధ్యాయుడు ఉబ్భెటి రామ కోటేశ్వరరావు ఈ అవార్డు ను అందుకున్నారు. అవార్డ్ గ్రీహిత ఉబ్భెటి రామకోటేశ్వరరావు పాడేరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్యానల్ గ్రేడ్ ప్రాధాన ఉపాధ్యాయుడు గా పనిచేస్తు పదవి విరమణ చేశారు. గతంలో విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవిన్ ప్రకాష్ పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రామకృష్ణ రావు, రిజ్లీ (ఐ ఏ ఎస్) ఏజెన్సీ డిఈఓ అన్నపూర్ణమ్మ చేతులు మీదుగా ఏన్నొ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉబ్బెటి రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ తనకు ఈ అవార్డు అందజేసిన సంస్థకు, అభిమానులకు,పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉబ్భెటి రామకోటేశ్వరరావుకు గురు బ్రహ్మ రాష్ట్ర స్థాయి అవార్డు, ఆణిముత్యం అవార్డు రావడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునరావాస కమిషనర్ తమర్భ బాబురావు నాయుడు(ఐ ఎ ఎస్), అసిస్టెంట్ కమిషనర్ కే.టి బాబు, బి ఎం కె వర ప్రసాద్ (వైస్ ఛాన్సలర్), హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (యు ఎస్ ఏ)రాష్ట్ర ( టి డబ్ల్యూ టి ఓ) ఉపాధ్యాయులు సంఘం అధ్యక్షులు చిరటపులి శ్రీనివాస్ పడల్,గౌరవ అధ్యక్షులు గంగ్గన్నాపడాల్,ఉపాధ్యక్షులు పలసి కృష్ణరావు,గెజిటెడ్ ప్రాధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శెట్టి పుర్ణ చంద్రరావు,గండేరు రంగరావు చింతడి శ్రీ రామ్మూర్తి గండేరు నిరీక్షణరావు, నాగేశ్వరరావు,రేగం సూర్యనారాయణ, కుంటుబ సభ్యులు శ్రేయోభిలాషులు ఆయనను అభినందించారు.

# తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వడంలో ప్రజలు మమేకం అవ్వాలి

## నర్సీపట్నం డిఎల్‌పీఓ ఆర్.శిరీష రాణి గురాందొరపాలెం లో ర్యాలీ

నర్సీపట్నం : వ్యర్థాల పై యుద్ధం పేరుతో నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ ను నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్ శిరీష రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సిబ్బందికి అందజేయాలని కోరారు. బహిరంగ మలవిసర్జన వందశాతం మానుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.వర్మీ అక్కడ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి నూకారపు శ్రీనివాసు చెట్టు పల్లి కార్యదర్శి రమణ ఈఓ పిఆర్‌డి సిహెచ్ ప్రేమ లీల, సచివాలయం సిబ్బంది గ్రామాల్లో ఉన్న వాలంటీర్లు,మన ఊరు మన బాధ్యత సంస్థ నుండి ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారు.



తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని సూచిస్తున్న డిఎల్‌పిఓ ఆర్.శిరీష రాణి

## బాలభానుమూర్తి చేతుల మీదుగా


# వినియోగదారుల హక్కుల చట్టం పుస్తక ఆవిష్కరణ

సింహాచలం: వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రజలుకు మరియు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విదంగా పుస్తకాలు ప్రచురించి ఆంధ్రప్రదేశ్ లో అన్ని ప్రాంతాల్లో ఉచిత పంపిణీ చేయడంలో బాగంగా వినియోగదారుల హక్కుల సంస్థ ఆంధ్రప్రదేశ్ అద్యక్షులు వికాస్ పాండే ఆదేశాలు మేరకు డిసెంబర్ 13న అడవివరం శాఖ గ్రంధా లయంలో వినియోగదారుల హక్కుల సంస్థ చినగదిలి మండల కన్వీనర్ డాక్టర్ విజినిగిరి బాలభానుమూర్తి చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం గ్రంధాలయ అధికారి పి.వి. ఎన్.రాజు ఆద్వర్యం వహించగా ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి హెచ్.ఎస్.రామకృష్ణ ఆర్థిక సాయంతో పుస్తక ప్రచూరన చేసారు. ఈ సందర్భంగా బాల భానుమూర్తి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టం గురించి తెలుసుకోవాలను కొనేవారు గ్రంధాలయ అధికారిని సంప్రదించి ఉచితంగా పుస్తకం పొందవచ్చు.ఈ కార్య క్రమంలో సమాజ హిత ఎడిటర్ కె.వి.ఎస్.నర సింహం, పాఠకులు,బాలభాలికలు పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు



విశాఖపట్నం : ఆరోగ్యం పట్ల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు పిలుపునిచ్చారు.32వ వార్డ్ పరిధిలోని చలువతోటకు చెందిన పేరుపల్లి గరియ్య అనే వృద్ధుడు అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబానికి చేయూతగా కందుల నాగరాజు ఆర్థిక సహాయం చేసి,ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చలిగాలులు ఎక్కువగా ఉన్నాయని, వృద్దులు,చిన్నారు లను జాగ్రత్తగా చూసుకోవాలని నాగరాజు కోరారు.ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని, లేదా ఆరోగ్య కార్యకర్త లను సంప్రదించాలని నాగరాజు కోరారు.

అవసరార్ధం తనను కానీ తన ట్రస్ట్ సభ్యులను కానీ సంప్రదించవచ్చని నాగరాజు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న కె.కె రాజు



గురుద్వార్ : విశాఖపట్నంలో అక్కయ్యపాలెం నుండి మద్దిలపాలెం వచ్చే జాతీయ రహదారిపై ద్విచక్రవాహనంపై వెళుతున్న రామకృష్ణ మరియు మరో వ్యక్తి మార్గ మధ్యలో ఆటో ఢీకొని వేంటనే రోడ్ మీద పడిపోవడంతో గాయాలయ్యాయి. స్థానికులు 108 ఫోన్ చేస్తున్నారు. అటుగా వస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కారు దిగి క్షతగాత్రులను పరామర్శించి వెంటనే దగ్గరుండి వేరే వాహనంపై ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మానవత్వం చాటుకున్న కె కె రాజు ను స్థానికులు అభినందించారు.

# దేవాదాయశాఖా మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

మాకవరపాలెం : దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తక్షణమే రాజీనామా చేయాలని బిజెపి యువమోర్చ రాష్ట్ర నేత నగిశెట్టి గంగబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రి తాను ప్రాతినిద్యం వహిస్తున్నది దేవాదాయశాఖకు అన్న విషయం మర్చిపోయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. దేవాదాయశాఖ మంత్రిగా ఉంటూ అన్యమతస్తులకు గుడులు కట్టిస్తామని, చర్చిలు, మసీదలు, దర్గాలు నిర్మిస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు.



నగిశెట్టి గంగబాబు

దేవాదాయశాఖ అనేది పూర్తిగా హిందూ దేవాలయాలకు సంబంధించిన మంత్రిత్వశాఖ అని అవగాహన లేదా అని సూటిగా ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యేగా సొంత నిధులతో ఇంకో మతానికి సంబంధించిన నిర్మాణాలు చేసుకోవచ్చునని హితవు పలికారు. దేవాదాయ శాఖా మంత్రిగా ఈ తరహా ప్రకటనలు చేయడానికి ఏ రకంగా అర్హత లేదన్నారు. దేవాదాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఇష్టం వచ్చిన పని చేసుకోవచ్చునని మంత్రికి సూచించారు.

హిందువుల మనోభావాలు అవమాన పరుస్తూ చేసిన ప్రకటనలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



గాజువాక : ఏపీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో సీఐటీయు నేత జి..సుబ్బారావు అధ్యక్షతన సోమవారం రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ సమావేశం విజయవాడ సిఐటియు ఆఫీసులో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మి కులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెండు నెలల జీతాలు ఐదు నెలల హెల్త్ అలవెన్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్సిపల్ ఫెడరేషన్ సిఐటియు అధ్యక్షులు జి సుబ్బారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేసే ఏపీ ఆప్ కోస్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను సచివాలయానికి పంపిం చవద్దని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల బకాయి జీతాలు, అలవెన్స్ ఇవ్వని యెడల ఈ నెల 21వ తేదీన రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ కార్మికులంతా పనులు నిలుపుదల చేసి కలెక్టర్ ఆఫీసు ముందు వంటావార్పు చేసే కార్యక్రమం చేపడుతుందని తెలిపారు.

# నేటి నుంచి మార్గశిరమాసోత్సవములకు శ్రీకారం





విశాఖపట్నం : మార్గశిరమాసోత్సవములకు రేపే శ్రీకారం స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబి నామ సంవత్సర మార్గశిర పాడ్యమి మంగళవారం అనగా తేది: 15-12-2020 మార్గశిర అమావాస్య నుండి బుధవారం తేది: 13-01-2021వరకు భక్తుల కల్పవృక్షమై వెలసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవములు జరుగును. కావున తేది: 15-12-2020న ఉదయం గం.. 10.10 ని.లకు దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేశ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి మార్గశిరమాసోత్సవములు ప్రారంభించెదరు. రేపటి నుండి శ్రీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి రోజు ఉదయం వేదపారాయణ, సప్తశతీపారాయణ, లక్ష్మీహోమం నిర్వహించబడును.

మార్గశిర మాసంలో శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులకు స్లాట్ జారీ కోవిడ్-19 నిబంధనలు కారణంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవములలో శ్రీ అమ్మవారి దర్శనములు నో మాస్క్, నో ఎంట్రీ పద్ధతిలో నిర్వహించ బడును. కావున భక్తులు శ్రీ అమ్మవారి దర్శనంనకు ఉచిత దర్శనంతో సహా అన్ని రకాల దర్శనములకు ముందుగా స్లాట్ బుక్ చేసుకోనవలెను. ఆలయ ప్రాంతంలో ఎటువంటి దర్శన టిక్కెట్లు విక్రయింపబడవు. దర్శన స్లాట్ పొంద గోరు భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి టెంపుల్, అంబికబాగ్, జగదాంబ జంక్షన్ మరియు శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం, టౌన్ కొత్త రోడ్, విశాఖపట్నంలలో అడ్వాన్స్ స్లాట్ స్లీప్ జారీ చేయుట జరుగుచున్నది తేది: 07-12-2020న ప్రారంబించబడిన దర్శన స్లాట్ నకు భక్తుల నుండి స్పందన పెరుగుచున్నది. ప్రతి రోజు ఉదయం 9.00 గం..ల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు అడ్వాన్స్ స్లాట్ స్లీప్ తీసుకొనవలెను. ఆదార్ కార్డ్ లేనిదే శ్రీ అమ్మవారి దర్శనమునకు అనుమతించబడదు భక్తులు గమనించమనవి.ప్రోటోకాల్ దర్శనములు ఉదయం 7.00 గంటల నుండి 9.00 గంటల వరకు మాత్రమే శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పములతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో తేది: 15-12-2020 మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం.ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించబడును.

ఈ పూజ యొక్క రుసుము రూ. 1116/-, పై పూజలకు ఆసక్తి గల భక్తులు పాల్గొనగలరు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా ఏరియా ఆస్పత్రికి వితరణ

**మూడు వందల పిపిఈ కిట్లను పంపిణీ చేసిన పాకలపాడు వైఎస్ఆర్ యూత్**



నర్సీపట్నం : నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గంలోని గొలుగొండ మండలం పాకాలపాడు వైయస్సార్ యూత్ తరపున బి కే టి టైర్స్ అల్లు రమేష్ తదితరులు 300 పికెట్లు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి ఉచితంగా పంపిణీ చేశారు సోమవారం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పాల్గొన్నారు వాస్తవానికి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే పోకపోవడంతో ఈ పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయినట్లు వారు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి కే టి టైర్స్ నుండి అల్లు రమేష్, మేడిశెట్టి నాయుడు, రాజాన అప్పలనాయుడు, మేడిశెట్టి నానాజీ, యాళ్ళ నాయుడు, పాకలపాడు పాఠశాల ఉపాధ్యాయుడు బొడ్డు వెంకట రమణ, పలివెల నాగేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణి దేవి మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రిలో హెడ్ నర్సు మాలతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమలలో 'బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్' సర్వ సభ్య సమావేశం



ద్వారకా తిరుమల : .ప.గో.జిల్లా ద్వారకా తిరుమలలో ద్వారకా తిరుమల మండల యూనిట్ సర్వ సభ్య సమావేశం వి.వి.ఆర్ ఫంక్షన్ హాలు నందు వై.సునీల్,ప్రభాకర్,వెంకటేష్,రవి ల ఆద్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌ.అధ్యక్షుడు కర్రి.తిరుపతి రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు విచ్చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు మాట్లాడుతూ సంఘంలో ఉండే ప్రతీ సభ్యుడు పేరు ముందు డాక్టర్ గాని,పేరు చివరన ఎటువంటి డిగ్రీలు పెట్ట కూడదని,ప్రధమ చికిత్స కేంద్రం అని మాత్రమే వ్రాయాలని సూచించారు.అదేవిధంగా సభ్యులు తమ దగ్గరకు వచ్చే వారికి ప్రధమ చికిత్స మాత్రమే అందించి తదుపరి మెరుగైన వైద్యము కొరకు తమకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి పంపించ వలెనని,ప్రస్తుతం కరోనా వైరస్ రెండవ దశలో ఉన్నందున సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ ఒక్కరు మాస్కులు ధరించి,శానిటైజేషన్ తో కాని సబ్బుతో కాని చేతులు శుభ్ర పరచు కోవాలని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించబోయే వైయస్ఆర్ విలేజ్ క్లీనిక్ లలో గ్రామీణ వైద్యులను (ఆర్ఎంపి,పిఎంపి, బిఎంపి) హెల్త్ ప్రొవైడర్స్ గా గుర్తించాలని ఆకాంక్షించారు. అలాగే ద్వారకా తిరుమల మండల యూనిట్ అధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని,సంఘం యొక్క నియమ నిబంధనలకు అందరం కట్టుబడి ఉంటామని తెలిపారు.ఈ కార్య క్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదిలం.బెన్నబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరికి.శ్రీనివాస్,రాష్ట్ర కోశాధికారి ఎ.వి.వి.యస్ .శ్రీనివాస్ కుమార్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆర్.శ్యామ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అద్దంకి. సూర్య,జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.మురళీధర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్రే.నర్సింహామూర్తి,షేక్ ఆశిక్,ఎమ్.వి. రత్నం, మెహర్ ప్రసాద్ మరియు ఎమ్.మృంత్యం జయరావు, ఆచార్యులు మరియు ద్వారకా తిరుమల మండల యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం సభ్యులను ఘనంగా సత్కరించారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



అచ్యుతాపురం : వెదురువాడ పంచాయితీ సర్వే నెం 1 లో గల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం నష్టపరిహారం చెల్లించాలంటూ వెదురువాడ సచివాలయం వద్ద రైతుల నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ ఇళ్ల స్థలాలు కోసం రైతులు భూములు లాక్కోవడం అన్యాయమని , రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పుర్రె శ్రీనివాసరావు, గొర్లె నూకరాజు, కూండ్రపు సోమునాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



కీ.శే.ద్రోణంరాజు సత్యన్నారాయణ జయంతి సందర్భంగా కీ.శే.ద్రోణంరాజు శ్రీనివాసరావు జ్ఞాపకార్థం స్టార్ క్లబ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఫుట్‌బాల్ పోటీలకుగాను 35 వ వార్డు వై.యస్.ఆర్.సి.పి నాయకులు కొణతాల శ్రీనుగారు 4000 రూపాయల చెక్కును ద్రోణంరాజు శ్రీవత్సవ్ మరియు కోనా వెంకట్ చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు అందచేశారు, ఈ కార్యక్రమంలో కంటుముచ్చు తాతారావు, పడలా శ్రీనివాసరెడ్డి, ఉరికిటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం వద్ద జర్నలిస్టుల నిరసన



అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్రిడేషన్ కమిటీ లో జర్నలిస్ట్ యూనియన్ లకు ప్రాతినిధ్యం కల్పించకపోవడాన్ని నిరశిస్తూ సోమవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద అనకాపల్లి పాత్రికేయులు నిరశన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ మాట్లాడుతూ అక్రిడేషన్ కమిటీ లో జర్నలిస్ట్ యూనియన్ లకు ప్రాతినిధ్యం కల్పించకుండా చిన్న చూపు చూడడం తగదన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్న పాత్రికేయుల కృషిని ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అధికారంలోకి రాకముందు జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన జగన్ ఇపుడు వారి సమస్యలను పరిష్కరించకపోగా అక్రిడేషన్ కమిటీలో స్థానం లేకుండా చేయడం దుస్సాహసం అన్నారు. జర్నలిస్ట్ యూనియన్ లకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని, పాత్రికేయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 90 రోజులు లో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, 18 నెలలు గడుస్తున్నా హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈనెల 25 వ తేదీన జర్నలిస్టు లకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతం ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపాత్రుని రమేష్, శిలపరశెట్టి ప్రసాద్, పి. రామకృష్ణ, గంటా శ్రీను, ఎం. కన్నప్పారావు, పి. పూర్ణచంద్రరావు, జగదీష్, వై.నాగు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి



## 25 న ఇళ్ల స్థలాలు కేటాయించాలి

విశాఖపట్నం : ప్రభుత్వం నియమించిన అక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ కు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ నగర అధ్యక్షులు పోతుమహంతి .నారాయణ్ ఇతర ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జర్నలి స్టులకు జారీచేయనున్న నూతన అక్రిడిటేషన్లకు సంబంధించి ఇటీవలే పలు ప్రభుత్వ విభాగాల అధికారులతో కమిటీని నియమించడం జరిగిందని అయితే ఈ కమిటీల్లో ఎన్నడూలేని విధంగా జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి ఆయా కమిటీల్లో అర్హత పొందిన అన్ని జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టులకు సంబంధించి ఈ నెల 25 న ఇళ్ల స్థలాల విషయమై ప్రకటన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రమాద బీమా పాలసీతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ గడువు కూడా పెంచాలని కోరారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుండి నేటివరకు అక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు లేకుండా కమిటీలు ఏర్పాటుకాలేదని ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయం తీసుకొందో తెలియడం లేదన్నారు. అధికారుల సంఘాలవల్ల జర్నలిస్టులకు న్యాయం జరగదన్నారు.

ఆయా విషయాలను పరిశీలించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వర రావు.జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్..ఇతర ప్రతినిధులు జి. శ్రీనివాసరావు, బొప్పన రమేష్ ఎంఎస్ అర్ ప్రసాద్..ఎం వి రాజశేఖర్., ఎంఏఎన్ పాత్రుడు, ఎన్.రామకృష్ణ, శర్మ,రవిశంకర్ రాఘవ,జగదీశ్,చిన్న, నగేష్ బాబు..గణేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టరేట్ ఎదుట ఇందుకు సంభందించి నినాదాలు చేశారు.

# గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన 'జానీ'



అనకాపల్లి : జీవీఎంసీ 82 వ వార్డులో చిరు వ్యాపారులకు జగనన్న తోడు గుర్తింపు కార్డులను సోమవారం పంపిణీ చేసారు. ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాద్ ఆదేశాల మేరకు పట్టణ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు యువజన నాయుకలు జాజుల రమేష్ చేతులుమీదుగా చిరు వ్యాపారులకు కార్డులను అందజేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద చిరువ్యాపారులను ఆదుకోవాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న తోడు వ్యాపారులు ఆర్ధికాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వ్యాపారస్తులు ఆర్ధికంగా తోడుగా నిలిచి వారి కాళ్ల మీద వారు నిలబడే విదంగా బ్యాంకుల ద్వారా రుణాలను అందించి వ్యాపారాభివృద్ధికి తోడునందించాలని, ముఖ్యమంత్రి జగన్ ఈ పథకం రూపొందించారన్నారు.

కులాలలకు అతీతంగా అర్హులైన పేద ప్రజలందరకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్‌చ కుండల రామకృష్ణ, కూండ్రపు సత్తిబాబు, వియ్యపు శ్రీనివాస్ యాదవ్ కోన ఉమ, వేదుల పాక, శివ, సచివాలయ సిబ్బంది వాలంటరీలు మహిళలు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు అక్రిడేషన్ కమిటీలో ప్రాతినిధ్యము కల్పించాలి

- 25 న ఇళ్ల స్థలాలు జర్నలిస్టులకు కేటాయించాలి... - ఏపీ యు డబ్ల్యూ జే నిరసన




విశాఖపట్నం : ప్రభుత్వం నియమించిన అక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వినయ్ చంద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపియుడబ్లుజె నగర ప్రధాన కార్యదర్శి కే చంద్రమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలస్టులకు జారీచేయనున్న నూతన అక్రిడిటేషన్లకు సంబంధించి ప్రభుత్వ విభాగాల అధికారులతో కమిటీని నియమించడం జరిగిందన్నారు. అయితే ఈ కమిటీలో ఎన్నడూలేని విధంగా జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి ఆయా కమిటీల్లో అర్హత పొందిన అన్ని జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నామన్నారు. గత అయిదు దశాబ్దాలుగా అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్ట్ యూనియన్ నాయకులకే ప్రాతినిధ్యం కల్పిస్తున్నారని గుర్తుచేశారు.

జర్నలిస్టులకు ఈ నెల 25 న ఇళ్ల స్థలాల కేటాయింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు.

.. అక్రిడేషన్ కమిటీలు పునరుద్ధరించాలని ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ చేస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి రాము కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు మెట్ట కృష్ణారావు, చంద్రరావు, కే .రాము ,విస్సా కుమార్, మౌలానా ,కె.కిషోర్ కుమార్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కోటేశ్వరరావు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పోలీసుల తీరు దారుణంగా ఉంది



రంపచోడవరం: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వంతల రాజేశ్వరి అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగినది .ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా పులివెందుల గ్రామంలో ఒక ఎస్సీ మహిళ దారుణంగా హత్యకు గురవ్వడం చాలా బాధాకరం. ముఖ్యమంత్రి ఇలాకాలో జరగడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. మరి రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అందరికీ అర్థమవుతుంది.కనుక పోలీసు తీరు చాలా దారుణంగా ఉందని వి చారం వ్యక్తం చేశారు. ఇలాంటి దారుణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇలాంటి హత్యా రాజకీయాలు ఏ ప్రభుత్వంలో ఇప్పటివరకు జరగలేదు కనుక ఇది పూర్తిగా వైయస్సార్ ప్రభుత్వం వైఫల్యమెనని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. మరియు రాష్ట్రంలో మహిళల పైన దాడులు, అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఎన్ని దిశ పోలీస్ స్టేషన్ లు పెట్టిన మహిళలకు రక్షణ కరువైందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడబాల బాపిరాజు ,మహిలనాయకురాలు వై నిరంజన్ దేవి, జీ సునీత,డి జనార్ధన్ , సాలాది బాపిరాజు,సత్యవతి ,షేషయమ్మ, సింహాచలం మేహర్బబా గౌడ్,అన్నిక అప్పారావు,పాస్టర్ విశాల్, రమయమ్మ, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు తల్లి గౌరమ్మ మొదటి వర్ధంతి

## పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి శ్రావణ్ కుమార్...



పాడేరు : అరకు వేలి మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు గారి తల్లి గౌరమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా గౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్. తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మా కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మా నానమ్మ గారు లేని లోటు తీర్చలేనిదని నానమ్మ ఏ లోకంలో ఉన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్ధిస్తున్నాను. అని నాన్న గారైన కీర్తిశేషులు కిడారి సర్వేశ్వరరావు గారు మా మధ్య లేకపోయినా నాకు చాలా పెద్ద కుటుంబాన్ని ఇచ్చారని నా జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేస్తానని గిరిజన ప్రాంత అభివృద్ధికై గిరిజన ప్రాంత సమస్యలపై పోరాటం చేయడానికి ఎప్పుడు ముందు ఉంటానని ఆ భగవంతుని ప్రార్ధిస్తున్నాను.

# ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో తమ సెంటర్లను స్ట్రింజెంట్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ లో తిరిగి ప్రారంభం

**- కేంద్ర మరియు రాష్ట ప్రభుత్వాల ద్వారా నిర్దేశితమైన అన్ని గైడ్ లైన్స్ ముందు జాగ్రత్త చర్యలుగా పాటించబడును.**

**- కంటైన్మెంట్ జోన్ లోపల ఉన్న అన్ని శాఖలు మూసివేయబడి ఉండును.**

**- ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగులు, ఉదాహరణకు గర్భవతులైన మహిళలు మరియు 65 సంవత్సరాలకు పైబడిన సిబ్బంది ఈ పరిసరాలలోనికి అంగీకరించబడరు.**

**- ప్రస్తుతం, వారానికి ఒకసారి స్టూడెంట్స్ కు అస్థిర పద్ధతిలో క్లాస్ రూములలో సందేహ నివృత్తి క్లాసులు మాత్రమే నిర్వహించబడును.**



విశాఖపట్నం: టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసులలో నేషనల్ లీడర్ అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఇఎస్ఎల్), కేంద్ర ప్రభుత్వం మరియు సంబంధిత రాష్ట ప్రభుత్వాల ద్వారా నిర్దేశితమైన స్ట్రింజెంట్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (SOPs) తో ఆంధ్రప్రదేశ్ అంతటా తమ సెంటర్లను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా వైజాగ్ నగరంలోని ద్వారక నగర్, గాజువాక మరియు అక్కాయ్ పాలెం ఆకాష్ ఇనిస్టిట్యూట్ల కార్యకలపాలను తిరిగి ప్రారంభించనుంధి. ఈ గైడ్ లైన్స్ దేశం అంతటా వ్యాపించి ఉన్న అన్ని ఆకాష్ ఇనిస్టిట్యూట్ సెంటర్ల ద్వారా పూర్తిగా పాటించబడును

ప్రస్తుతం వారానికి ఒకసారి స్టూడెంట్స్ కొరకు అస్థిర పద్ధతిలో క్లాస్ రూముల్లో సందేహ నివృత్తి క్లాసులు మాత్రమే నిర్వహించబడును. స్టూడెంట్స్ మధ్య ఆన్ లైన్ మరియు డిస్టాన్స్ లెర్నింగ్ ప్రోగ్రాములు ఎంకరేజ్ చేయబడి, క్లాస్ రూం కోచింగ్ కు హాజరు కావటానికి ఇష్టపడే విద్యార్థులు తమ తల్లి దండ్రుల నుంచి లిఖిత పూర్వక అనుమతి తీసుకు రావటం తప్పనిసరి అని ఇనిస్టిట్యూట్ తెలియజేసింది. ఆకాష్ ఇనిస్టిట్యూట్ తమ శాఖలలో కాంటాక్ట్-లేని అటెండన్స్, పార్కింగ్ లాట్స్, కారిడార్స్ మరియు లిఫ్టులలో క్రౌడ్ మేనేజ్మెంట్ పాటిస్తూ, వైరస్ స్ప్రెడ్ అయ్యే ప్రమాదాన్ని తగ్గిస్తున్నది.

**అనుసరించ వలసిన అనివార్య పద్ధతులు:**

స్టాఫ్ మరియు స్టూడెంట్స్ అన్ని సమయాలలో ఫేస్ మాస్క్ ఉపయోగించుట అనివార్యం ప్రవేశం సమయంలో హ్యాండ్ హైజీన్ (శానిటైజర్ డిస్పెన్సర్) మరియు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి ఆరోగ్య సేతు యాప్ ఇంస్టలేషన్ మరియు వినియోగం అవసరం ఉంది. తల్లిదండ్రుల లిఖితపూర్వక అనుమతితోనే విద్యార్థులు ఇనిస్టిట్యూషన్లకు హాజరు కావాలి విజిటర్ల ప్రవేశం పూర్తిగా నిషిద్ధం చేయవలెను 6 అడుగుల ఫిజికల్ /సోషల్ డిస్టాన్సింగ్ తప్పక పాటించాలి. అందరు పెర్మనట్ మరియు కాంట్రాక్ట్ స్టాఫ్స్ కు భద్రత గురించి ముందు జాగ్రత్త చర్యల పూర్తి ట్రైనింగ్ ఇవ్వబడవలెను

పరిసరాలలో ఓవర్ క్రౌడింగ్ జరగకుండా ఆపుటకు స్టూడెంట్స్ కు ఫ్లెక్సిబుల్ క్లాసులు మరియు టైమింగులు ఏర్పాటు చేయబడును. ఈ సెంటర్లలో క్లాస్ రూముల లోపల అతితక్కువ ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించబడి, టెంపరేచర్స్ 24 నుంచి 30 డిగ్రీల సెల్సియస్ కు సెట్ చేయబడి, సంబంధిత హ్యూమిడిటీ 40-70% వద్ద మెయింటైన్ చేయబడుతుంది మరియు ఈ పరిసరాలలో కెఫెటేరియా మూసివేయబడి ఉంటుంది.

ప్రతి రోజూ ఫ్లోర్ ను కనీసం రోజుకు మూడు సార్లు 1% సోడియం హైపోక్లోరైట్ సొల్యుషన్ తో పరిశుభ్ర పర్చుట జరుగుతుంది మరియు సరిపోయినంత హ్యాండ్ వాషింగ్ సౌకర్యాలు అందజేయ బడతాయి. కోవిడ్-19 గురించి ముందు జాగ్రత్త చర్యలు, రాష్ర ప్రభుత్వ మరియు జిల్లా హెల్ప్ లైన్స్ యొక్క సంప్రదింపు వివరాలు తో పాటు, ఏదైనా ఎమర్జన్సీలో ఉపయోగించు కొనుటకు దగ్గరలోని కోవిడ్ సెంటర్స్ వివరాల గురించి అవగాహన పెంచుటకు పరిసరాలు అంతటా పోస్టర్లు మరియు స్టాండీల ద్వారా ప్రముఖంగా ప్రదర్శించుట జరుగుతుంది.

సెంటర్స్ తిరిగి ప్రారంభించుట పై మాట్లాడుతూ, శ్రీ ఆకాష్ చౌధరి, డైరెక్టర్ మరియు సిఇఒ, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఇఎస్ఎల్) ఇలా అన్నారు, "మా విద్యార్థుల భద్రత మా ప్రాథమిక బాధ్యతగా మేము భావిస్తాము. లాక్ డౌన్ తర్వాత మా సెంటర్లను తిరిగి ప్రారంభిస్తున్నాం, మేము అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం, ఆరోగ్యవంతమైన మరియు సురక్షితమైన పరిసరాల కొరకు అన్ని ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలు పాటిస్తున్నాం అని మేము తల్లిదండ్రులకు నమ్మకం కలగజేస్తున్నాం.

కోవిడి-19 తో మా పోరాట శక్తిని పెంచుకొనుటకు, వైరస్ వ్యాప్తిని తగ్గించుటకు మేము మంచి పరిశుభ్రత మరియు హైజీన్ ప్రాక్టీసెస్ ప్రయోజనాలు గురించి అవగాహనను పెంచుతున్నాం."

ఎమర్జన్సీ కేర్ రెస్పాన్స్ టీమ్, జనరల్ సపోర్ట్ టీమ్, హైజీన్ ఇన్స్పెక్షన్ టీమ్, కమొడిటీ సపోర్ట్ టీమ్ మొదలైన టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు చేయబడినవి, ఇవి నిరంతరంగా మరియు క్రమబద్ధంగా పరిస్థితిని మానిటర్ చేస్తాయి.

ఆకాష్ ఇనిస్టిట్యూట్ అకడమిక్ సక్సెస్ సాధించాలని కృషి చేసే విద్యార్థులకు సాయపడాలనే లక్ష్యంతో పని చేస్తున్నది. ఇది నేషనల్ అకడమిక్ టీమ్ ద్వారా మార్గనిర్దేశితమైన కరిక్యులమ్, కంటెంట్ డెవలప్మెంట్ అండ్ ఫ్యాకల్టీ ట్రెయినింగ్ మరియు మానిటరింగ్ కొరకు ఇన్-హౌస్ ప్రాసెస్ కలిగి ఉంది. ఎఇఎస్ఎల్ అనేక సంవత్సరాలుగా, విద్యార్థులు వివిధ మెడికల్ & ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలు మరియు NTSE, KVPY, మరియు ఒలింపియాడ్స్ వంటి కాంపిటీటివ్ పరీక్షలలో నిరూపిత సెలక్షన్ ట్రాక్ రికార్డ్ చూపించారు.

# 'ఇ-స్పందన' నిర్వహించిన జివిఎంసి అదనపు కమిషనర్ ఆషా జ్యోతి



విశాఖపట్నం :- పట్టణ పరిధిలో కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుండడం వలన ప్రజల వద్ద నుండి విన్నపములు నేరుగా స్వీకరించేందుకు అవకాశము ఉండుటలేదు. కావున, దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్జాల సహాయముతో ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల వద్ద నుండి విన్నపములు సోమవారం ఇ-స్పందన కార్యక్రమంలో జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ ఆషా జ్యోతి స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులపై వివరణ ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదనపు కమిషనర్ తెలిపారు. ఇ - స్పందన కార్యక్రమంలో పట్టణ పరిధిలో పలు ప్రాంతాల నుండి మొత్తము 08 ఫిర్యాదులు రాగా, దీనిలో ఎలెక్ట్రికల్ విభాగానికి %--% 02, పబ్లిక్ వర్క్స్ విభాగానికి - 01, హార్టికల్చర్ విభాగానికి 01, ప్రజారోగ్య %ఖుఎజూ%బీ శానిటేషన్ విభాగానికి 03, పట్టణ ప్రణాళికా విభాగానికి 01 చెందినవి. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ వీటిపై తగుచర్యలు తీసుకునే నిమిత్తం సంబందిత అధికారులకు పంపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు ఏ.వి.రమణి, సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వై. మంగపతిరావు, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఎ ఏ.ఒ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



*విశాఖ దక్షిణ నియోజక వర్గంలో జరుగుతున్న భూగర్భ విద్యుత్ లైన్ల పునరుద్ధరణ కార్యక్రమం త్వరిత గతిన పూర్తి చేయాలని, నగరం అంతా గతుకుల మాయమై పోయి, పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు తరచూ గురువుతున్నారని, సత్వరమే పనులు వేగవంతం చేసి, గోతులు పూడ్చి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడగలరని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఈ.పి.డి.సి.ఎల్ చైర్మన్ నాగమణి ని కలసి వినతి పత్రం ఇవ్వటం జరిగినది.*



*టెక్కలి మాజీ శాసన సభ్యులు సత్తారు లోఖనాధం నాయుడు మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన మంత్రివర్యులు కృష్ణ దాస్ , కేంద్ర మాజీ మంత్రి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా కిల్లి కృపారాణి . కార్యక్రమంలో పాల్గొన్న చింతాడ గణపతి, ఉషారాణి, కిరణ్ గుప్తా, కే.ధర్మారావు, ధవళ కృష్ణ, శ్రీధర్ రెడ్డి, పలువురు నేతలు.*



*మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, ఎం.ఎల్. ఏ. బొత్స అప్పల నరసయ్య లను మర్యాద పూర్వకంగా కలిసిన సమాచార హక్కు చట్టం కమిషనర్ రేపాల శ్రీనివాసరావు*

# బీజేపీ నేతలను కలిసిన స్వామి స్వాత్మానందేంద్ర







విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. సోమవారం భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ నివాసానికి వెళ్లారు. జనవరి 14వ తేదీ నుంచి హరిద్వార్ లో ప్రారంభం కానున్న మహా కుంభమేళా గురించి చర్చించారు.

హిమాలయ పాద ప్రాంతమైన రిషికేశ్, హరిద్వార్ లలో తమ పీఠం నిర్వహించే కార్యకలాపాల గురించి తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు హాజరయ్యే భక్తులకు విశాఖ శ్రీ శారదాపీఠం తరపున సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. దీనికి కేంద్ర ప్రభుత్వం తగిన సహకారం అందించాలని కోరారు. అనంతరం కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి హర్ దీప్ సింగ్ పూరి కోరిక మేరకు ఆయన కార్యాలయాన్ని సందర్శించారు. విశాఖ శ్రీ శారదాపీఠం ప్రాముఖ్యతను, హైందవ ధర్మ పరిరక్షణకు చేపడుతున్న కృషిని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి స్వామీజీ వివరించారు. కేంద్ర అర్బన్ అఫైర్స్ మినిస్ట్రీ కార్యదర్శి దుర్గా శంకర్ మిశ్రా, యూత్ రూరల్ ఎంటర్ ప్రైజ్ ప్రతినిధి సంజయ్ రాయ్ తదితరులు ఢిల్లీలో స్వామి స్వాత్మానందేంద్రను కలిసి ఆశీస్సులు అందుకున్న వారిలో ఉన్నారు.

# అర్హులందరికీ వైయస్ఆర్ భీమా, జగనన్నతోడు అందాలి

## జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్





విశాఖపట్నం : జిల్లాలో అర్హులైన వారందరికీ వైయస్ఆర్ భీమా జగనన్నతోడు పథకాలు వేగంగా అందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ ఆదేశించారు. సోమవారం జివియంసి, డి.ఆర్.డి.ఎ., యు.సి.డి., బ్యాంకు అధికారుతో ఈ వియమై తన ఛాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన పథకాలను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలన్నారు. ఏ మాత్రం అలసత్వం వహించినా చర్యలు తప్పవన్నారు. లబ్దిదారులకు ముందుగా అవగాహన కల్పించాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని అందరికీ భీమా సౌకర్యం వర్తించేలా చేయాలన్నారు. అదే విధంగా జగనన్నతోడు కార్యక్రమంలో చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల వారి వివరాలు సేకరించి వారందరికీ జగనన్నతోడు పథకంద్వారా ప్రభుత్వం ఇస్తున్నరూ.10 వేల ఆర్ధిక సహాయం అర్హులందరికీ అందించాలన్నారు.

ఈ సమావేశంలో జి.వి. యం.సి. కమిషనరు జి.సృజన, జే.సి. పి.అరుణ్ బాబు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరక్టర్ వి.విశ్వేశ్వరరావు, జిల్లా పంచాయితీ అధికారి కె.కృష్ణకుమారి, లీడ్ బ్యాంకు మేనేజరు ప్రసాద్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 న అప్పన్న ఉత్తరద్వార దర్శనం

## నేటి నుంచి రూ.300/-ల టిక్కెట్లు అమ్మకాలు

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ప్రధాన ఉత్సవాలలో వకటైన స్వామివారి ఉత్తరద్వార దర్శనం ఈ నెల 25 వ తేదీన నిర్వహించనున్నట్టు ఆలయ అధికారులు తెలియజేశారు ఉత్తరద్వారం లో స్వామివారు భక్తులకు తెల్లవారు ఝామున 5 గం లనుండి ఉదయం 10 గం ల వరకు దర్శనం ఇవ్వనున్నారు.

కోవిడ్ నేపథ్యంలో ప్రోటోకాల్ వి ఐ పీ 300 రూ ల టికెట్ లు పరిమితి సంఖ్యలో 5000 టికెట్ లు మాత్రమే అందుబాటులో ఉంచారు ఈ టిక్కెట్లు నేటినుంచి కొండ దిగువున శ్రీ దేవి కాంప్లెక్స్ నందు అడ్వాన్స్ బుకింగ్ గా లభించనున్నాయి. మిగతా టిక్కెట్లు ఎదావిదిగా లభించనున్నాయి కోవిడ్ నిబంధనలు ప్రకారం 60 సంవత్సరాల పై బడిన వృద్ధులు 10 సం లలోపు పిల్లలకు అనుమతించమని దర్శనం నకు విచేయు భక్తులు మాస్క్ తప్పని సరిగా ధరించి సోషల్ డి స్టన్స్ పాటించాలని దేవస్థానం అధికారులు కోరారు.



# 'జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు' పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం : గౌరవ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారి క్యాంప్ కార్యాలయంలో సోమవారం 'జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు' (14-12-2020 నుండి 20-12-2020 వరకు) పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇపిడిసియల్ విశాఖజిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సూర్య ప్రతాప్, జోన్-3 కార్యనిర్వాహక ఇంజనీర్ (ఇఇ) సింహాచలం నాయుడు మరియు ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు విద్యుత్ పొదుపు గురించి మాట్లాడుతూ ఇంధనాన్ని వృథా చేయవద్దు అని, ఇంధన పొదుపు సంక్షరణ మన రక్షణ అని, విద్యుత్ పొదుపు మనందరి బాధ్యత అని మరియు రోజుకో యూనిట్ పొదుపు చేస్తే అది మన అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలియజేశారు. ఎనర్జీ ఎఫిషియన్సీ కలిగిన స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలను విద్యుత్ వినియోగదారులు వాడాలని సూచించారు.



# అనర్హులకు ...పింఛన్లు ...?

- దివ్యాంగుల ముసుగులో నొక్కేస్తున్నారు
- క్రాంతినగర్ సచివాలయంలో రెండేళ్ళుగా సాగుతున్న భాగోతం
- ప్రభుత్వ ఖజానాకు 'కోట్ల'లలో చిల్లు
- చోద్యం చూస్తున్న పై అధికారులు......?
- సచివాలయం సిబ్బందిపై పలు అనుమానాలు...?



సచివాలయం ఫైల్ ఫోటో

గాజువాక : ప్రభుత్వం పటిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పింఛన్ల పథకం పక్కదారిపడుతుంది. అర్హులకు మాత్రమే అందించవలసిన పింఛన్ల సొమ్మును అనర్హులు నొక్కేస్తున్నారు. నకిలీ పత్రాలు జతచేసి కొన్ని, అసలు ఎటువంటి పత్రాలులేనవి కొన్ని కొందరు వికలాంగుల ముసుగులో పింఛన్లును బొక్కేస్తున్నారు. సూత్రదారులైన ఇంటి దొంగలే పాత్రదారులతో చేతులు కలిపి జేబులు నింపుకుంటున్నారు. జోన్-4 పారిశ్రామిప్రాంతం 63వ వార్డు (పాత49వ) వార్డు క్రాంతినగర్ సచివాలయం 1086348లో జరుగుతున్న ఈ తంతుపై అధికారులు స్పందించకపోవడంతో ప్రభుత్వ ఖాజానాకు భారీగా చిల్లుపడుతుంది. సుమారు రెండేళ్ళుగా సాగుతున్న ఈ బాగోతంలో సిఓ అన'కొండమ్మ' ఓ పుత్ర'రత్నం' మింగేసింది కోట్లపైమాటే. ఏపిడిఓ, సచివాలయ సిబ్బంది చూసిచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి.


***వివరాలలోకి వెళితే......*** పారిశ్రామికప్రాంతం జోన్-4 జీవీయంసీ 63వ (పాత49వ)వార్డు క్రాంతినగర్ సచివాలయం (1086348)లో సచివాలయంలో అర్హులైన సుమారు 380 లబ్దిదారులకు ప్రతీ నెల పలురకాల ప్రభుత్వ పింఛన్లు సిబ్బంది అందజేస్తున్నారు. దీంట్లో దివ్యాంగుల పింఛన్లు లబ్దిదారులలో సుమారు 101మంది ఉండగా వీరిలో 53మందికి ఎటువంటి దృవపత్రాలు లేకుండా 'దివ్యాంగుల ముసుగు'లో పింఛన్లు బొక్కేస్తున్నారు. గత తెదేపా ప్రభుత్వంలో హాయంలో పింఛన్లు పంపిణీలో ప్రధానపాత్ర వహించిన సి.ఓ అన'కొండ'మ్మ పచ్చపార్టీకి చెందిన పుత్ర'రత్నం' అనర్హులతో కుమ్మకై పింఛన్ల లబ్దిదారుల జాబితాలో సుమారు 148మందిని చేర్చి పింఛన్లు పక్కదారి పెట్టిన వాదన ఉంది. నెలకు ఒక్కోక్కరికి రూ.3000 చొప్పున గత రెండేళ్ళుగా సుమారు కోటిపైనే పక్కదారి పట్టించి ప్రభుత్వ ఖాజానాకు చిల్లు పెట్టినట్లు తెలిసింది. ఒక్క క్రాంతినగర్ సచివాలయంలోనే కాకుండా ఏకంగా 49వ వార్డులో ఈ అనర్హుల జాబితా చాంతాడంత ఉన్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో వార్డు సిఓగా వ్యవహరిస్తున్న కొండమ్మ, గతంలో 49వ వార్డు తెదేపాలో కీలకపాత్ర వహించి, ప్రస్తుతం వైకాపాలోకి జంపైన ఓ పుత్ర' రత్నం' సూత్రదారులుగా వ్యవహరించి భారీగా జేబులు నింపుకున్నట్లు ప్రచారం జోరుగా వినిపిస్తుంది. వైకాపా ప్రభుత్వం మారడంతో ఈ ఏడాది జనవరి నుంచి సచివాలయ వ్యవస్థ రావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. సచివాలయం సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాగా అధికారులు మాత్రం ఈ విషయాన్ని రహస్యంగా దాచి రెండునెలలు పంపిణీ చేయకుండా చేసారు. అయితే మళ్ళీ ఈ వ్యవహారం మొదటకేవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తమ అభ్యర్థుల గెలుపుకోసం పశ్చిమ నియోజకవర్గంలోని వైకాపాకు చెందిన పెద్దతలకాయ తల దూర్చడంతో మళ్ళీ ఈ వ్యవహారం మొదలైందనే ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రభుత్వ పథకాలను దొడ్డిదారిన మళ్లించిన వారిపై చర్యలు తీసుకోకపోవడం, వార్డు అభ్యర్థుల గెలుపుకోసం అనర్హులకు ప్రభుత్వ ఫథకాలను అందజేయడం దారుణమని నిజమైన లబ్దిదారులు కొంత మంది ఆరోపిస్తున్నారు. గత రెండేళ్ళుగా అనర్హులు దివ్యాంగుల ముసుగులో పింఛన్లు సొమ్ము మింగేస్తున్న ఏపిడిఓ గాని జెడ్సీ గాని స్పందించకపోవడం వెనక వారికి తగిన వాటాలు అందుతున్నాయనే వాదన వినబడుతుంది. ప్రభుత్వ సొమ్మును భారీగా గండికొడుతున్న ఇంటిదొంగలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే ప్రభుత్వ ఖాజానా ఖాళీ ఖాయం అనే వాదన బలంగా వినబడుతుంది.

***ఇదీ సంగతీ.......*** రెండేళ్ళ క్రితం గత తెదేపా ప్రభుత్వం హయాంలో జిల్లా తెదేపాలో ప్రముఖ పాత్ర వహించిన ఓ సీనియర్ మహిళానేత పుత్ర 'రత్నం' అయిన ఓ తెదేపా నాయకుడు ఫించన్లు పంపిణీ, నమోదులో కీలక పాత్ర పోషించేవాడు. అతని వద్దే సంబంధిత వ్యవహారాలకు చెందిన లాగిన్ ఉండంతో ప్రభుత్వ సోమ్ము కాజేసేందుకు పథకం రచించాడు. దీనికి ఆదే విభాగానికి చెందిన సి.ఓ అన''కొండమ్మ''తో చేతులు కలిపి అనర్హులు కాని 148మందికి వికలాంగుల ముసుగులో పింఛన్లు పొందే జాబితాలో చేర్చాడు. ఈ వ్యవహారంలో లబ్దిదారునికి, సిఓకి, తనకు లబ్దికూరేటట్లు తెరలేపాడు. దీంతో అర్హుల జాబితాలో చేరిన అనర్హులు భారీ ఎత్తున పింఛన్ల సొమ్ముకు ఎగనామం పెట్టారు. అయితే ప్రభుత్వం మారడం సచివాలయ సిబ్బంది రాకతో ఈ వ్యవహారం బయటకు పొక్కింది. దీంతో పై అధికారులు అప్రమత్తమై అక్రమాలకు పాల్పడిన వారిపై కన్నేసారు. అయితే ఈ విషయంలో తనకు శిక్ష తప్పదని తెలుసుకున్న ఆ పసుపు నాయకుడు పుత్ర ''రత్నం'' పశ్చిమ నియోజకవర్గంలోని పెద్ద తలకాయ వద్ద కాళ్ళ బేరానికి రావడం, వెంటనే వైకాపా కండువా వేసుకోవడం చక...చక...జరిగిపోయాయి.

కాని పింఛన్ల వ్యవహారం మాత్రం యధాతధం. ఇంత భారీ సోమ్ముకు కన్నం పెడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అని సచివాలయంలోని కొంతమంది సిబ్బందే మదన పడుతున్నట్లు తెలిసింది. ఈ అవినీతిలో చాలామంది వాలంటీర్ల కుటుంబసభ్యులుండడం కొసమెరుపు...? ఇప్పటికైన పై అధికారులు దృష్టి సారించి ఈ వ్యవహారంలో ఇంటిదొంగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మింగిన ప్రభుత్వ సోమ్మును కక్కించాలని, నిజమైన లబ్దిదారులకు పింఛన్లు అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

**దీనిపై క్రాంతినగర్ సచివాలయం వెల్ఫేర్ అధికారిని రమణిని వివరణ కోరగా........**

ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని, అనర్హులైన దివ్యాంగులు 58 ఉన్నారని వారిపై పై అధికారులు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాకు ఎటువంటి చర్యలు తీసుకునే అధికారం లేదని పై అధికారులు ఏమి ఆదేశిస్తే అదే నిర్వహిస్తామని తెలిపారు.




అనర్హుల జాబితా ఫైల్ ఫోటో



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com